నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 16°

రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntrajanna.com పేజీలు : 16

పరుపులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్



డబుల్ బెడ్‌రూం నిర్మాణాలను పరిశీలిస్తూ, కలెక్టర్‌ను అడిగి తెలుసుకుంటున్న మంత్రి



విల్లాల తరహాలో

'డబుల్' ఇండ్లు


- జూన్‌లోగా నిర్మాణాలు పూర్తి చేయాలి
- మౌలిక వసతులన్నీ కల్పించాలి
- తెలంగాణ ఆవిర్భావ కానుకగా మినీట్యాంక్ బండ్
- నాలుగు ఎకరాల్లో పార్కు.. చెరువుపై సస్పెన్షన్ బ్రిడ్జి
- మల్కపేట రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయంగా పరిహారం
- గోదావరి జలాలతో మెట్ట ప్రాంతం సస్యశ్యామలం
- మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటీఆర్
- జిల్లాలో ఆకస్మిక పర్యటన.. పలు అభివృద్ధి పనుల పరిశీలన

సంపన్నులు నివసించే విల్లాలను తలపించేలా పేదల డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించాలనీ, జూన్‌లోగా నిర్మాణాలన్నింటినీ పూర్తి చేయాలని అధికారులను మంత్రి కేటీఆర్ ఆదేశించారు. గురువారం జిల్లాకు అకస్మాత్తుగా వచ్చిన ఆయన, ఎంపీ బాల్కసుమన్, కలెక్టర్, ఎస్పీ, టెస్కాబ్‌చైర్మన్ కొండూరితో కలిసి పర్యటించారు. మండెపల్లి వద్ద డబుల్ బెడ్ రూం ఇండ్లు, మల్కపేట రిజర్వాయర్ నిర్మాణాలను పరిశీలించి, ఆ తర్వాత సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువును సందర్శించి, ఎల్లారెడ్డిపేటలో మోడల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయాచోట్ల మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మెట్ట ప్రాంతం సస్యశ్యామలమవుతుందనీ, భూములు కోల్పోయిన నిర్వాసితులందరికీ న్యాయంగా రావాల్సిన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని కొత్త చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామనీ, మినీ ట్యాంక్‌బండ్‌ను తెలంగాణ ఆవిర్భావం రోజున జిల్లా ప్రజలకు కానుకగా ఇస్తానని చెప్పారు.

- రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తేతెలంగాణ

→ 16

టన్నెల్‌లో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్



'చలి'ంచిన కృష్ణభాస్కర్!

- బీసీ వసతి గృహాల విద్యార్థుల చూసి కరిగిపోయిన కలెక్టర్ → 2
- అమాత్యుడి ఇలాకాలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- తన నిధుల నుంచి పరుపులు, దుప్పట్లు కొనుగోలు
- 681మంది విద్యార్థులకు పంపిణీ
- రాష్ట్రానికే ఆదర్శం
- జిల్లావాసుల ప్రశంసలు

బీసీ వసతి గృహాల్లో వణుకుతున్న విద్యార్థులను చూసి కలెక్టర్ కృష్ణభాస్కర్ 'చలి'ంచిపోయారు. ప్రభుత్వం ఇచ్చే వాటితో సరిపెట్టకుండా తన నిధుల నుంచి ప్రత్యేకంగా ₹6.53 లక్షలు వెచ్చించి, పరుపులు, దుప్పట్లు కొనుగోలు ఉదారతను చాటుకున్నారు. నూతన సంవత్సర కానుకగా 681 మంది విద్యార్థులకు పంపిణీ చేసి ఆదర్శంగా నిలిచారు.

- సిరిసిల్ల, నమస్తేతెలంగాణ

బాల్యానికి భరోసానిద్దాం..

- మనిషి జీవితంలో వెలకట్టలేనిది బాల్యం
- బాలలు స్వేచ్ఛగా ఎదిగేలా బాటలు వేద్దాం
- హింస, లైంగిక వేధింపుల నుంచి రక్షిద్దాం
- పిల్లల రక్షణ చట్టం (పాక్సో)పై చైతన్యం చేద్దాం
- సమాజంలో మార్పు తీసుకొద్దాం

.. మధ్యపేజీలో

నాటిన మొక్కలను బాధ్యతగా పెంచాలి

- డీఆర్డీఓ రవీందర్
- హరితహారంపై అవగాహన కార్యక్రమం → 7



సదస్సులో మాట్లాడుతున్న డీఆర్డీఓ రవీందర్

సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలకు
విశేష స్పందన

■ హాజరైన 400 మంది కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల విద్యార్థులు



పోటీల్లో తలపడుతున్న బాలురు

కరీంనగర్ స్పోర్ట్స్ : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌స్టేడియంలో గురువారం నిర్వహించిన కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. రెండు జిల్లాల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు హాజరై పోటీల్లో పాల్గొన్నారు. అండర్–10, 12, 14 విభాగంలో విద్యార్థులకు స్ప్రింట్స్, లాంగ్ డిస్టెన్స్ రన్స్, త్రోస్, జంప్స్ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన 25 మంది బాలబాలికలను ఎంపిక చేసి ఈనెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే 4వ రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నారు. జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం తిరుపతిరావు, నందెల్లి మహిపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక పోటీల్లో పీఈటీలు హనుమంతు, రాజగోపాల్, చంద్రశేఖర్, నిరంజన్, ప్రేమ్‌రెడ్డి, సురేష్, ఖజాబీలు పాల్గొన్నారు. పోటీలకు ఎంపికైన వారి జాబితాను 5న ప్రకటించనున్నారు.



పోటీల్లో తలపడుతున్న బాలికలు

జియోట్యాగింగ్ చేసుకోని యజమానులు
ప్రభుత్వ పథకాలకు అనర్హులు
- జౌళి శాఖ ఏడీ అశోక్‌రావు

కలెక్టరేట్: సిరిసిల్లలోని చేనేత మగ్గాల సర్వే అనంతరం మరమగ్గాల యజమానులు జియోట్యాగింగ్ ఇప్పటివరకు చేసుకోని వారు ప్రభుత్వ పథకాలకు అనర్హులవుతారని చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు వి.అశోక్‌రావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిజమైన, అర్హులైన లబ్ధిదారులకు అందాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత మగ్గాల సర్వే చేయించి జియో ట్యాగింగ్ చేయించడం జరిగిందన్నారు. తెలంగాణలో 18 వేల మరమగ్గాలుండగా జిల్లాలో 175 చేనేత మగ్గాలను గుర్తించి జియోట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని మరమగ్గాలను సర్వే చేసి జియోట్యాగింగ్ చేయించడానికి నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సర్వే పనిని 'కార్వి డాటా మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, హైదరాబాద్' వారికి అప్పగించారన్నారు. ఈ సర్వేను మొదట జిల్లాలో చేపట్టి పూర్తి చేసిందన్నారు. జిల్లాలో మొత్తం 2017మంది ఆసాములు(యూనిట్లు) గుర్తించి 24,749 మరమగ్గాలను జియోట్యాగింగ్ చేశారని తెలిపారు. ఇంకా ఈ సర్వేలో గుర్తించబడకుండా, మీ యొక్క మరమగ్గాలకు జియోట్యాగింగ్ కబడనట్లయితే వెంటనే చేనేత జౌళి శాఖ కార్యాలయం, బీవైనగర్, సిరిసిల్లలో సంప్రదించాలని అశోక్‌రావు ప్రకటనలో కోరారు.

29న ఎస్సారార్ గ్రంథాలయ విభాగంలో వర్క్‌షాప్

కలెక్టరేట్: ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయంలో రెండు రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నితిన్, వర్క్‌షాప్ నిర్వహకులు జి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో వర్క్‌షాప్‌నకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 29, 30 తేదీల్లో 'లైబ్రరీ ఆటోమేషన్ న్యూజన్‌లిబ్ , డిజిటల్ లైబ్రరీ సాఫ్ట్‌వేర్ డిస్పేస్ 'అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్క్‌షాప్‌నకు కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు, విషయ నిపుణులు, గ్రంథాలయ సాఫ్ట్‌వేర్స్ గురించి శిక్షణ ఇస్తారని తెలిపారు. వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు రూ.500 చెల్లించాలని తెలిపారు. అవకాశం వినియోగించుకోవాలని అధ్యాపకులు ఖాజా జహీర్ అహ్మద్, మల్లారెడ్డి, సత్యప్రకాశ్, కామరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'చలి'ంచిన కృష్ణభాస్కర్!

(సిరిసిల్ల, నమస్తే తెలంగాణ) : జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల మౌలిక వసతులపై కలెక్టర్ కృష్ణభాస్కర్ స్పందించారు. చలికి ఇబ్బందులు పడకుండా తన సాయమందించారు. తన నిధుల నుంచి పడకగది వస్తువులు కొనుగోలు చేసి పంపిణీచేశారు. దీంతో కలెక్టర్ ఉదారతకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

681 మంది విద్యార్థులకు చేయూత..

జిల్లాలో తొమ్మిది బీసీ వసతీ గృహాలుండగా, 681 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం ఏటా అన్ని వసతిగృహాల విద్యార్థులకు బెడ్‌షీట్, చాపను అందిస్తుంది. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలకు ప్రత్యేక నిధులు ఉండడంతో, ప్రభుత్వం ఇచ్చే వస్తువులతో పాటు వారికి తగినన్ని వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. బీసీ వసతీ గృహాలకు నిధులు ప్రత్యేకంగా లేకపోవడంతో అరకొర వసతులతో వెల్లదీయాల్సి వచ్చేది. విద్యార్థుల పరిస్థితి చూసి చలించిన కలెక్టర్ తన నిధులు రూ. 6.53 లక్షలు వెచ్చించారు. ఒక్కొక్కరికి పరుపు, ఉన్ని బెడ్‌షీట్, దిండు కొనుగోలు చేశారు. ఒక్కొక్కరికి రూ.960 వెచ్చించి నాణ్యమైన వస్తువుల అందించడంతో విద్యార్థుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.

రాష్ట్రానికే ఆదర్శంగా కలెక్టర్

మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు యువ కలెక్టర్‌గా కృష్ణభాస్కర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. 'చేనేతను ఆదరించండి' అంటూ మంత్రి పిలుపునివ్వడంతో ప్రతి సోమవారం చేనేత దుస్తులను ధరిస్తూ, పంచెకట్టులో కార్యాలయానికి వస్తున్నారు. ట్విట్టర్ ద్వారా వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ట్విట్టర్‌లో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన కలెక్టర్‌గా రికార్డు సాధించారు. తాజాగా హాస్టల్ విద్యార్థులకు రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా పడకగది వస్తువులను కొనుగోలు చేసి మరోసారి ఆదర్శంగా నిలిచారు.



దుప్పట్లు అందజేస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

విద్యార్థులు ఇబ్బంది పడొద్దు



అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉన్నప్పుడే విద్యార్థులు ఇల్లు, తల్లిదండ్రులను గుర్తు చేసుకోకుండా ఉంటారు. అలాంటప్పుడే వారు చదువుపై ఏకాగ్రత పెడుతారు. ప్రభుత్వం కల్పించే వసతులను వినియోగించుకుని ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటున్నాం.

- కలెక్టర్ కృష్ణభాస్కర్

681 మంది విద్యార్థులకు లబ్ధి



కలెక్టర్ తీసుకున్న నిర్ణయంతో జిల్లాలోని 681 మంది బీసీ వసతిగృహాల విద్యార్థులకు లబ్ధి చేకూరింది. ఎస్సీ, ఎస్టీ శాఖలకు లాగా మాకు ప్రత్యేక నిధులు లేవు. కలెక్టర్ స్పందించి తన నిధుల నుంచి కొనుగోలు చేసి ఇచ్చారు. సార్‌కు ధన్యవాదాలు.

- అఫ్జల్, బీసీ సంక్షేమ అధికారి.

చలి ఎక్కువగా ఉంది



ఈ యేడు చలి ఎక్కువగా ఉంది. విద్యార్థులు చాల ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్‌గారు స్పందించి పరుపు, బెడ్‌షీట్లు కొనివ్వడం సంతోషంగా ఉంది.

- పద్మావతి, వార్డెన్, బీసీ వసతి గృహం, సిరిసిల్ల.

థాంక్యూ కలెక్టర్ సార్..



మా బాధను తెలుసుకుని మాకు పరుపులు, బెడ్‌షీట్లు ఇచ్చిన కలెక్టర్ సారుకు కృతజ్ఞతలు. చలి బాగా ఉన్నందున మేము చాల ఇబ్బంది పడుతున్నం. సార్ కొనిచ్చిన వాటితో తిప్పలు తప్పింది.

- గాయత్రి, విద్యార్థిని


గజగజ వణికినం..



మొన్నటిదాకా గజగజ వణికినం. సార్ కొనిచ్చిన బ్లాంకెట్లు మంచిగున్నయి. మాకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పుడు చలి బాధ ఎక్కువగా లేదు. సార్‌కు రుణపడి ఉంటం.

- హాసిని, విద్యార్థిని

రాజన్న ఆలయ సమాచారం



- రాజన్న ఆలయంలో శుక్రవారం ఉదయం 3.45 నుంచి 4 గంటలవరకు మంగళవాయిద్యాలు
- 4 గంటల నుంచి 4.30 వరకు సుప్రభాత సేవ
- 4.30 నుంచి 5 గంటల వరకు స్వామివారి దర్శనం.
- 5 గంటల నుంచి 6.30 వరకు అర్చకులతో ప్రాతఃకాలపూజ. భక్తులకు లఘు దర్శనం.
- 6.30 నుంచి 11.30 వరకు భక్తులకు స్వామి వారి దర్శనం.
  భక్తులకు గర్భగుడిలో అభిషేక పూజలకు అవకాశం.
- 11.30 నుంచి 12.15 వరకు స్వామివారికి అన్నపూజ, మహానివేదన.
- మధ్యాహ్నం 12.15 నుంచి 3 గంటల వరకు స్వామివారికి భక్తులు అన్న పూజ మొక్కులు
- 3 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకు స్వామివారి దర్శనం.
- సాయంత్రం 6గంటల నుంచి 7 గంటల వరకు స్వామి వారికి ప్రదోశ పూజ. లఘు దర్శనం. గర్భగుడి ప్రవేశం లేదు.
- 7 గంటల నుంచి రాత్రి 9 వరకు స్వామివారి దర్శనం. భక్తులు గర్భగుడిలో ఆకుల పూజ మొక్కులు నిర్వహించుకోవచ్చు.
- 9 గంటల నుంచి రాత్రి 10 వరకు స్వామి వారికి నిశీపూజ. స్వామి వారి లఘు దర్శనం.
- 10 గంటల నుంచి 10.30 వరకు స్వామి వారికి పవళింపుసేవ. అనంతరం ఆలయం మూసివేత.

-వేములవాడ కల్చరల్

సినిమాలు

సిరిసిల్ల

నటరాజ్ డీలక్స్	హలో..
విమల్	ఎంసీఏ
శ్రీలక్ష్మి	2 కంట్రీస్

వేములవాడ

శ్రీరాజరాజేశ్వర	ఎంసీఏ
శివరామకృష్ణ	హలో..



సిరిసిల్ల

ntnews.com ntrajanna.com

అమాత్యుడికి వినతుల వెల్లువ

■ సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్



మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పెద్దూరు వాసులు

సిరిసిల్ల రూరల్: జిల్లాలో గురువారం మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సుడిగాలి పర్యటన చేశారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి కేటీఆర్ తనిఖీ చేశారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లిలో చేపడుతున్న 1,260 డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, ఐటీఐ కళాశాల పనులను పరిశీలించారు. అంతకుముందు కేటీఆర్‌కు కలెక్టర్ కృష్ణభాస్కర్, ఎస్పీ విశ్వజిత్, జిల్లా అధికార యంత్రాంగం స్వాగతం పలికారు. ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి పర్యటనకు భారీగా తరలివచ్చారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే మంత్రికి అధికారులు, ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ వెంట పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మా రెడ్డి, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, చింతలఠాణ ఎంపీటీసీ శ్రీనివాస్, బద్దెనపల్లి సర్పంచ్ గుగ్గిళ్ల నిర్మల, జూపల్లి శ్రీనాథరావు, వైస్ ఎంపీపీ కొడూరి భాస్కర్‌గౌడ్, పెద్దూరు తిరుపతి, బండి దేవదాస్, గజభీంకార్ రాజన్న, మాట్ల మధు, అనిల్‌రెడ్డి, మోతే మహేశ్, గుగ్గిళ్ల అంజయ్య ఉన్నారు.



మండెపల్లిలో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ గంగసాయవ్వ

పౌష్టికాహారం అందించాలి

■ ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వ

గంభీరావుపేట: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వ అన్నారు. మండలంలోని ముస్తఫానగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఎంపీపీ సందర్శించారు. కేంద్రంలో చిన్నారుల సంఖ్య, అందిస్తున్న వివిధ హార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం, కోడి గుడ్ల నాణ్యతను పరిశీలించి, మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రభుత్వం పౌష్టికాహారం అందజేయాలన్నారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందిస్తూ, చిన్నారుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. చిన్నారుల ఎదుగుదలపై తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీపీ వెంట సర్పంచ్ ఉసికె దేవలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ ఉన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

■ బ్రెయిల్ లిపి రూపకర్త గొప్పవాడు

■ కలెక్టర్ కృష్ణభాస్కర్

■ పొదుపు భవన్‌లో లూయిస్ బ్రెయిల్ జయంతి



దివ్యాంగుడితో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్



బ్రెయిల్ చిత్రపటానికి నమస్కరిస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

కలెక్టరేట్: అంధులు ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలని కలెక్టర్ కృష్ణభాస్కర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రలోని పొదుపు భవనంలో మహిళలు, పిల్లల, వికలాంగుల, వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో గురువారం లూయిస్ బ్రెయిల్ జయంతిని నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్రెయిల్‌లిపి రూపకర్త లూయిస్ బ్రెయిల్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి, ప్రసంగించారు. అంధులకు ఉపయోగపడేలా బ్రెయిల్ లిపి రూపొందించిన లూయిస్ బ్రెయిల్ గొప్పవాడని కొనియాడారు. అంధులకు లూయిస్ బ్రెయిల్ అందించిన లిపి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ లిపిని ఉపయోగించుకుని అంధులు అన్నిరంగాల్లోనూ ముందున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అందరితో సమానంగా అంధులు కూడా పోటీ పడుతున్నారని చెప్పారు. చూపు లేని వారి కోసం లూయిస్ బ్రెయిల్ ఎంతో కృషి చేశారని జిల్లా సంక్షేమాధికారి సరస్వతి అన్నారు. అంధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని రీజినల్ ఆర్గనైజర్ గుగులోతు రేణ చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న అంధులను వారు సన్మానించారు. అనంతరం జేసీ యాస్మిన్‌బాషా, జిల్లా సంక్షేమాధికారి సరస్వతి దివ్యాంగుడు రోమాల దుర్గయ్యకు ట్రై సైకిల్ అందించారు. కార్యక్రమంలో డీపీఆర్వో మామిండ్ల దశరథం, డీఈఐవో రాంచందర్, డీసీవో శిరీష, పాపారావు, తడుక శ్రీనివాస్, మహేశ్, పల్లం లింగయ్య, దొంతినేని చంద్రరావ్, పొన్నాల మహేశ్, బాలసాని లక్ష్మణ్, సీహెచ్.వెంకటస్వామి, సీడీపీవో స్వప్న, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు శోభన, లక్ష్మీనారాయణ, రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మొక్కల సంరక్షణపై సమావేశం

గంభీరావుపేట: హరితహారంలో భాగంగా మండలంలో నాటిన మొక్కలపై సంరక్షణపై శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక రెడ్డి సంఘం భవనంలో ఉదయం 11గంటలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో సురేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి కలెక్టర్ కృష్ణభాస్కర్ హాజరవుతారని తెలిపారు. మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, హరిత రక్షణ కమిటీ సభ్యులు, సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

'గ్రామానికి గుర్తింపు తేవాలి'



పిట్ల నర్సింలు (ఫైల్)

ముస్తాబాద్: విద్యార్థులు ఉన్నతంగా చదివి, గ్రామానికి గుర్తింపు తేవాలని సర్పంచ్ పోతిరెడ్డి రాజయ్య అన్నారు. సీబీఎస్‌సీ-యూజీసీ-ఎన్‌ఈటీ వారు నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో చీకోడు గ్రామానికి చెందిన పిల్ల నర్సింలు సీటు సాధించడంతో ఆయన హర్షం వ్యక్తం చేసి, యువకుడిని అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఆయన వెంట కాంపెల్లి శ్రీనివాస్ యువజన సంఘం నాయకులు ఉన్నారు.

టీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఇల్లంతకుంట: టీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను గురువారం మండల పరిషత్ ఆవరణలో ఎంపీపీ గుడిసె ఐలయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంధ్యారాణి, ఎంఈవో బన్నాజి, టీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీహరి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సత్యనారాయణ, రాజు, జిల్లా బాధ్యులు రాజశేఖర్‌రెడ్డి, వెంకటయ్య, మండలాధ్యక్షుడు రామలింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.రాజు, ఉపాధ్యక్షుడు డి.రాజయ్య, సర్పంచులు కే.వెంకట్‌రెడ్డి, జి.భూపతిరెడ్డి పాల్గొన్నారు.


టీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఉపాధ్యాయులు

NEET MODEL PAPER



For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast, mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex, lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes, diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5 3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates, water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H_2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing Co_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure
A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium
d) Pulmonary Vein	

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosuria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin.
This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}

K= {a, e, i, o, u}

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. జాబితా రూపం/రోస్టర్ రూపం

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం

N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

N = {1, 2, 3, 4, ...}

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. పరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= {x/xεZ, x^2 < 30}



బి. K= {x/xεR, x^2 =1}

సి. R= {x/xεN, x+1=2}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. అపరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}

Z = {.......-3, -2, -1, 0, 1, 2, 3, ...}

W = {0, 1, 2, 3, ...}

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. R= {x/x εN, x+2=2}

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. R= {x/x εN, x^2=4}

డి. పైవన్నీ

సమాధానం:డి

2. విశ్వసమితి

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా–1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా–2:

E = {a, e, i, o, u}

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?

సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

w = {0, 1, 2, 3 ....}

n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1

F = {1, -1}

n(F) = 2

4. తుల్య సమితులు

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.

- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}

B⊂A అవుతుంది.

2. B = {2, 4, 6}, B = {2, 4, 6}

B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

A⊂A (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}

B⊂A, B≠A

7. ఉన్నత సమితి

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}

B⊃A, B≠A

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. A⊃B

2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}

B⊂A, B=A

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసాష్టవ ధర్మం అంటారు.

2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.

3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య =2^n

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1

iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తాం



ఎల్లారెడ్డిపేటలో స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్



మాట్లాడుతున్న ఎస్పీ విశ్వజిత్

- జిల్లాలోని అన్ని ఠాణాల సుందరీకరణ
- ఎస్పీ విశ్వజిత్

ఎల్లారెడ్డిపేట: స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించేందుకే ప్రస్తుత పోలీస్‌స్టేషన్లను ఆధునిక ఠాణాలుగా పునరుద్ధరిస్తున్నామని ఎస్పీ విశ్వజిత్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిపేట స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను ఐటీ, పురపాలక శాఖామంత్రి కేటీఆర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఠాణాను ఆధునికీకరించే లక్ష్యంతో పనులను చేపట్టినట్లు వివరించారు. పోలీస్ కమాండెంట్ గది ద్వారా నేరాలను అదుపు చేస్తామని ఆయన తెలిపారు. ఫిర్యాదు దారుకు స్నేహపూర్వక వాతావరణం కల్పించేందుకు రిసెప్షనిస్టు గదిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఠాణాలోని వసతులు, సుందరీకరణ పనులను చూసి మంత్రి కేటీఆర్ ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లాలోని అన్ని ఠాణాలను ఆధునిక ఠాణాలకు పునరుద్ధరించేందుకు ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రావు, డీఎస్పీ వెంకటరమణ, ఎస్బీడీఎస్పీ నరహరి, సీఐలు రవీందర్, శ్రీనివాస్ రావు, విజయ్‌కుమార్, రఘుచందర్ ఎస్బీ ఎస్ఐ మారుతీ, పలు ఠాణాల ఎస్ఐలు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఎంపీపీ మల్లుగారి పద్మ
- కొత్తపల్లిలో 'గోరుముద్ద' ప్రారంభం



విద్యార్థినికి అల్పాహారం అందిస్తున్న ఎంపీడీవో

గంభీరావుపేట : ప్రత్యేక తరగతుల్లో భాగంగా పదో తరగతి విద్యార్థులకు దాతల సహకారంతో అందిస్తున్న అల్పాహారం (గోరుముద్దను) సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలని జడ్పీటీసీ మల్లుగారి పద్మ, ఎంపీడీవో సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన 'గోరుముద్ద' కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రతతో చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మండలానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు. ప్రత్యేక తరగతులలో తమకు వచ్చిన సందేహాలను సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చిన మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గౌరినేని వెంకటమ్మ–నారాయణరావును వారు అభినందించారు. అనంతరం విద్యార్థులకు జడ్పీటీసీ, ఎంపీడీవో అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గంగారాం, నేతలు గొనినేని నారాయణరావు, బీనవేని దేవయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



అనంతారంలో చెక్కును అందజేస్తున్న తిరుపతి

ఇల్లంతకుంట : నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి చెక్కు అని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడుగు తిరుపతి అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతారం గ్రామానికి చెందిన బాబుకు రూ.60 వేలు, తిప్పాపూర్ గ్రామానికి చెందిన చిన్నకు రూ. 8వేలు, గొల్లపల్లి గ్రామానికి చెందిన శివరాజుకు రూ.56 వేలు, నర్సక్కపేట గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డికి రూ.26 వేలు, గాలిపెల్లి గ్రామానికి చెందిన పద్మకు రూ.26 వేలు, వంతడుపుల గ్రామానికి చెందిన బ్రహ్మయ్యకు రూ.20 వేలు, కనకయ్యకు రూ. 20,500, కనుకవ్వకు రూ.8వేలు మంజూరుకాగా ఆర్థికసాయం చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు వెంకట్‌రెడ్డి, అనగోని మమత, ముత్యం తిరుపతి, బొల్లవేణి మంజుల, అరుకుటి మల్లేశం, ఎంపీటీసీ రాజేశం, నాయకులు చల్ల నారాయణ, రమేశ్, రాజిరెడ్డి, లక్ష్మణ్, కల్యాణ్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

కరీంనగర్ కల్చరల్: స్థానిక భగత్‌నగర్ శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయంలో గురువారం ఉదయం రాజవీరు–సరస్వతి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు పడిపూజ నిర్వహించగా దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్, వేములవాడ రాజరాజేశ్వర ఆలయ ఈవో దూస రాజేశ్వర్– శాంత దంపతులు ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మంగళంపల్లి రాజేశ్వరశర్మ, చాణక్య శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వేణుగోపాల్‌గౌడ్ దూస రాజేశ్వర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, గద్దె జగదీశ్వ రాచారి, దొంత రవి, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న వేములవాడ రాజరాజేశ్వర ఆలయ ఈవో దూస రాజేశ్వర్

సంఘాలు- కార్యవర్గాలు

సిరిసిల్ల టౌన్: తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అఫ్జల్‌వుర్ రహ్మాన్, గౌరవ అధ్యక్షుడిగా ముంతాజొద్దీన్, అసోసియేట్ అధ్యక్షుడిగా సర్దార్ సరబిత్‌సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజహార్‌వహాబ్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అబ్దుల్‌జమీల్, అదనపు కార్యదర్శిగా అబ్దుల్ హకీం, ఉపాధ్యక్షులుగా వహీదొద్దీన్, నదీమ్, అరీఫొదీదన్, మొహిసిన్, మహబూబ్‌అలీ, రుక్సానబేగం, సంయుక్త కార్యదర్శులుగా పుష్పలత, యూసుఫ్, సజ్జత్ హుస్సేన్, ఖాజసమి అహ్మద్, సయ్యద్ జమీరొద్దీన్, మోయిన్‌పాషా, కార్యనిర్వాహక కార్యదర్శులుగా రహ్మాన్, రహీం, కారుణ్యకుమార్, ఖాజాపాషా, అన్వర్‌హుస్సేన్, ప్రచార కార్యదర్శిగా సయ్యద్ రహ్మత్‌అలీ, కోశాధికారులుగా గౌసొద్దీన్, ఖుతుబొద్దీన్, సాంస్కృతిక, క్రీడా కార్యదర్శిగా జియావొద్దీన్ రజ్వీ, సభ్యులుగా యూసుఫ్, జలీల్ ఎన్నికయ్యారు.

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల మండలం చంద్రంపేటలో గురువారం అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా నర్మెట సంతోశ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా మల్లేశం, కార్యదర్శిగా స్వామి, కోశాధికారిగా ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా నర్సయ్యను ఎన్నుకున్నారు.

'దళితులపై దాడులు సహించం'

సిరిసిల్ల టౌన్: మహారాష్ట్రలో దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎ.బాలరాజు అన్నారు. దాడులకు నిరసనగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్‌లో మహారాష్ట్ర సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. ఎన్.సత్యం, ఎం.కిరణ్, ఎన్.నర్సయ్య, టి.బాలకిష్టయ్య, మల్లేశం, యాదయ్య పాల్గొన్నారు.

పూలే ఆశయాలు అనుసరణీయం

■ జిల్లా విద్యాధికారి రాధాకిషన్



సిరిసిల్ల టౌన్: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఈవో రాధాకిషన్



వీర్నపల్లి: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సిరిసిల్ల టౌన్: స్త్రీ విద్యాభివృద్ధి కోసం విశేష సేవలందించిన సావిత్రిబాయి పూలే ఆశయాలు అనుసరణీయమని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. యూటీఎఫ్, బీటీఎఫ్, టీఎస్ ఎంఎస్‌టీఎఫ్, బోధి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాలు గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మండలస్థాయి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా స్త్రీ విద్య అభివృద్ధితోపాటు అణగారినవర్గాల అభ్యున్నతికి పూలే అందించిన సేవలు చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్వాడి గంగరాజు, ఎలగొండ రవి, లత, శిరీష, రజిత, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల రూరల్: వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు

■ పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

సిరిసిల్ల రూరల్: మహాత్మా సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒద్యారం మధుసుదన్ అన్నారు. సావిత్రిబాయి జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని తంగళ్లపల్లి మండలం మండెపల్లి మోడల్ స్కూల్‌లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు టీఎస్ యూటీఎఫ్, బీటీ ఏ, టీఎస్ ఎంఎస్‌టీఎఫ్, బీఈఎస్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కని నవీన్‌నేత, జిల్లా కార్యదర్శి ఆడేపు శివకుమార్, కేజీబీవీ ఉపాధ్యాయురాలు అనిత, మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాలరాజు ఉన్నారు.

■ పూలే జీవితం ఆదర్శనీయం

వీర్నపల్లి: సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయమని బోధి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు మారుపాక రాజు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి మారువలేని కొనియాడారు. బాల్య వివాహాల్ని రూపుమాపుతూ 52 పాఠశాలలు నెలకొల్పిన ఆదర్శమూర్తులు పూలే దంపతులనీ, వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సంధ్యారాణి, టీఎస్ యూటీఎఫ్ నాయకులు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను బాధ్యతగా పెంచాలి

■ డీఆర్డీవో రవీందర్

■ హరితహారంపై అవగాహన



డీఆర్డీవో రవీందర్‌కు మొక్కను బహుకరిస్తున్న ఏపీవో సబిత

ఇల్లంతకుంట: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను బాధ్యతగా పెంచాలని డీర్డీవో రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్య వైశ్య భవన్‌లో గురువారం హరితహారంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. గ్రామాల్లో నాటిన మొక్కలను కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మొక్కలను పెంచడానికి సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సర్పంచ్ అధ్యక్షతన హరిత రక్షణ కమిటీ ఉంటుందనీ, ఆ కమిటీ ద్వారా గ్రామాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మొక్కల పెంపకంతోనే వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించగలుగుతామని స్పష్టంచేశారు. మొక్కలు ఎక్కువగా పెంచితేనే సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా పది మొక్కలు నాటి కాపాడాలన్నారు. ఎండాకాలంలో మొక్కలకు నీరు పోసేందుకు ప్రత్యేకంగా వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీపీవో చంద్రశేఖర్, డీఎఫ్‌వో శ్రీనివాస్‌రావు, మండల ప్రత్యేకాధికారి శ్రీధర్‌రావు, ఎంపీపీ గుడిసె ఐలయ్య, జడ్పీటీసీ సిద్దం వేణు, గ్రంథాలయ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ దొంతి మల్ల య్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సంధ్యారాణి, ఎంఈవో దేవేందర్, ఏపీవో సబిత, ఏవో ఉమాపతి, పశు వైద్యాధికారులు శ్రీకాంత్‌రెడ్డి, సతీశ్, సర్పంచ్ సంజీవ్, ఎంపీటీసీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న పౌర సంక్షేమ సమితి సభ్యులు

'ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నిషేధించాలి'

కలెక్టరేట్: సిరిసిల్ల పట్టణంలో క్యారీ బ్యాగులు పూర్తి స్థాయిలో నిషేధించాలంటూ పౌర సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ రమణాచారికి వినతిపత్రం అందించారు. మున్సిపాల్టీలో ఏర్పాటు చేసిన పౌర సేవా కేంద్రంలో జవాబుదారితనం లోపించిందంటూ ఫిర్యాదు చేశారు. అనంతరం పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియంకార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ క్యారీబ్యాగులు నిషేధించడంలో పూర్తిస్థాయిలో మున్సిపల్ శాఖ తొలుత ఉధృతమైన చర్యలు చేపట్టిందనీ, తదుపరి చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. క్యారీ బ్యాగుల క్రయవిక్రయాలు పట్టణంలో విచ్చలవిడిగా జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం మున్సిపాల్టీలలో చేపట్టిన పౌరసేవా కేంద్రంలో దరఖాస్తుదారునికి తప్పనిసరిగా సేవలు అందేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పౌరసంక్షేమ సమితి ఉపాధ్యక్షులు మ్యాన చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వేముల సత్యానారాయణ, కుసుమ గణేశ్, గజ భీంకార్ మల్లాజి, బోగ వెంకటేశం, దొంతుల ప్రతాప్, ఎడమల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

'స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలి'

గంభీరావుపేట: ప్రభుత్వం ఇంటింటికీ అందిస్తున్న చెత్త బుట్టలను వినియోగించుకుంటూ స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని ఎంపీడీవో సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీగాధలో గురువారం సర్పంచ్ భూషణం అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించగా, ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తడి, పొడి చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకుంటూ, చెత్త బండి ఇంటి ముందుకు వచ్చినప్పుడు చెత్తను అందులో వేయాలన్నారు. హరితహారంలో భాగంగా గ్రామంలో నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ మహేశ్, నేతలు గౌరినేని నారాయణరావు, మాణిక్యరావు, వార్డు సభ్యులు ఉన్నారు.



గ్రామస్తులకు చెత్త బుట్టలు అందజేస్తున్న ఎంపీడీవో సురేందర్‌రెడ్డి

రేపటి నుంచి శిక్షణ తరగతులు

ముస్తాబాద్:
నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహించే ఎమ్మార్పీస్ తెలుగు రాష్ట్రాల రాజకీయ శిక్షణ తరగతులకు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని టీఎస్ ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మెట రాజు మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా జిల్లాకు చెందిన సుంకపాక దేవయ్య నియామకంపై వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆవునూరి బాబయ్య, జిల్లా అధికార ప్రతినిధి కూడెల్లి ప్రవీణ్‌కుమార్, ఎల్లం, మధుసుదన్, బాలకిషన్, రాములు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

ఉన్నత విద్యకు ఇదే ప్రోత్సాహం

- ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు సర్కారు తీపికబురు
- నీట్, జేఈఈలో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ప్రైవేటుకు దీటుగా నిలవాలని ఆదేశాలు
- వంద మందికి అవకాశం
- ఉమ్మడి జిల్లా కేంద్రంలో శిక్షణ కేంద్రం
- రెండు నెలల పాటు తర్ఫీదు
- మార్చి 19నుంచి తరగతులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు రాష్ట్ర సర్కారు తీపి కబురు అందించింది. ప్రతిభ, పట్టుదల ఉండి ఉన్నత చదువుల కోసం శిక్షణ తీసుకోలేని వారికి నీట్, జేఈఈ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆసక్తి ఉన్న వందమందిని ఎంపిక చేయాలని ఆదేశాలు రాగా, ఇప్పటికే విద్యాధికారుల బృందం రంగంలోకి దిగింది. మార్చి 19 నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రంలో తరగతులు ప్రారంభం కానుండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. - మంథని, నమస్తే తెలంగాణ

కళాశాల విద్య బలోపేతమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం మరో నిర్ణయం తీసుకుంది. ప్రైవేటుకు దీటుగా పోటీ పరీక్షల్లో రాణించేందుకు నీట్, జేఈఈల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత చదువుల కోసం పోటీపరీక్షలు రాయడం తప్పనిసరిగా మారింది. నేటి పోటీ ప్రపంచంలో అందులో ఉత్తీర్ణత కావడం కష్టమే. ఆర్థికంగా ఉన్న వారి పిల్లలు కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదువుతుంటారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఇంటర్మీడియెట్ తర్వాత ఉన్నత చదువులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీంతో ఆయా కళాశాలల విద్యార్థులే ఎక్కువ శాతం నీట్, జేఈఈ తదితరాల్లో సీట్లు సాధించగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కళాశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి మెరికల్లా తయారు చేసేందుకు ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది. ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులకు నీట్ జేఈఈ ఉచిత శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ..

ఇంటర్ విద్యార్థులకు గొప్ప భవిష్యత్ ఇవ్వాలని సంకల్పించిన ప్రభుత్వం రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి 50 మంది బాలురు, మరో 50 మంది బాలికలు మొత్తంగా 1000 మందికి తొలి విడత శిక్షణ ఇవ్వాలని నిర్ణయం జరిగింది. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎనిమిది బాలికల జూనియర్ కళాశాలలు, 50 జూనియర్ కళాశాలలు ఉండగా, 100 మందిని ఎంపిక చేయనున్నారు. వారందరికీ కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ ఇచ్చేందుకు ఇంటర్ విద్య ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మార్చి 19నుంచి తరగతులు ప్రారంభం..

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ప్రభుత్వ ఇంటర్ కళాశాలల విద్యార్థులకు శిక్షణ తరగతులు మార్చి 19నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయాన్ని కల్పిస్తారు. తరగతుల్లో ఉచితంగా బోధించేందుకు ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రిన్సిపాళ్లు, అధ్యాపక సంఘాల నాయకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం విశేషం. రెండు నెలల పాటు జరిగే ఈ శిక్షణకు జిల్లాలో ఆసక్తి ఉన్న విద్యార్థుల జాబితా పంపాలని ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కమిషనర్ అశోక్ ఉత్తర్వులు జారీ చేయగా, ఇప్పటికే రంగంలోకి దిగిన ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు జాబితా రూపొందించే పనిలో పడ్డారు.

తొలి విడత 100మందికి..

ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం పదో తరగతిలో సాధించిన జీపీఏ ఆధారంగా మెరిట్ విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఒక్కో ఉమ్మడి జిల్లా నుంచి 100 మందికి అవకాశం కల్పించాలని నిర్ణయించడంతో తొలి విడతలో 50 మంది బాలికలు, 50 మంది బాలురకు ప్రాధాన్యం ఇస్తారు. ఇప్పటి వరకు జిల్లాల్లో ఉన్నతంగా చదువుతున్న మెరిట్ విద్యార్థులపై వల వేసి తమ కాలేజీలకు గొప్ప పేరు తెచ్చుకొంటున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఈ నిర్ణయంతో కాస్త అడ్డుకట్ట పడినట్లే అని చెప్పుకోవచ్చు.

ఇదో గొప్ప అవకాశం



నీట్, జేఈఈలో చక్కని ప్రతిభను చాటేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఇదో గొప్ప అవకాశం. మెరిట్ విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ కళాశాల విద్యార్థులందరికీ ఇలాంటి శిక్షణ ఇస్తామని ఇటీవలె విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి వెల్లడించడం శుభపరిణామం. ఇంటర్ విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నది.

-జిల్లా ఇంటర్ విద్యాధికారి బీనారాణి

బాల్యానికి భరోసానిద్దాం..

- మనిషి జీవితంలో వెలకట్టలేనిది బాల్యం
- స్వేచ్ఛగా ఎదిగేలా బాటలు వేద్దాం
- హింస, లైంగిక వేధింపుల నుంచి రక్షిద్దాం
- పిల్లల రక్షణ చట్టం (పోక్సో) పై చైతన్యం చేద్దాం
- సమాజంలో మార్పు తీసుకొద్దాం

పాపం బాలలు! అభం శుభం తెలియని చిన్నారులు. నోరెత్తలేరు. ఎదురుతిరగలేరు. జరిగిన అన్యాయాన్ని ఎవరికీ చెప్పకోలేరు. ఈ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మృగాళ్లు రెచ్చిపోతున్నారు. మంచితనం ముసుగులో వేధిస్తున్నారు. హింస, లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ఇలా దగా పడిన పిల్లలంతా అభద్రతాభావంతో, కలత చెందిన మనస్తత్వంతో ఎదుగుతారు. సమాజంపై ఏహ్యభావం పెంచుకొని భవిష్యత్‌లో సమాజవ్యతిరేకులుగా మారుతారు. ఇలాంటి వారే ఉన్మాదులుగా, శాడిస్టులుగా, తీవ్రవాదులుగా మారే ప్రమాదమున్నది. అందుకే మనిషి జీవితంలో విలువైన బాల్యానికి భరోసా ఇవ్వాల్సిన అవసరమున్నది. పిల్లల రక్షణ చట్టం పోక్సోపై అందరిలో చైతన్యం తేవాల్సి ఉన్నది.

- జగిత్యాల, నమస్తే తెలంగాణ





ఇటీవల ఓ యువకుడు ఆరేళ్ల చిన్నారిని చాక్లెట్ ఇస్తానని నమ్మించి నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టి లైంగికదాడి చేసిన ఘటన రాష్ట్రమంతటినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దారుణం పిల్లల సంరక్షణను ప్రశ్నార్థకం చేసింది. పిల్లల శరీర భాగాలతో వికృత చేష్టలకు పాల్పడే చీడ పురుగులు సమాజంలో కోకొల్లలుగా ఉన్నారు. అలాంటి వారి వేధింపులు, దాడులకు బలైన పిల్లలు అభద్రతాభావంలో పెరుగుతారు. సమాజంపైనే అసహ్యం పెంచుకొని, ఒంటరితనాన్ని అలవాటు చేసుకొని క్రమంగా శాడిస్టులుగా, తీవ్రవాదులుగా, ఉన్మాదులుగా మారుతుంటారు. అందుకే పెద్దలు కళ్లుతెరవాలని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. పిల్లల రక్షణ చట్టం పోక్సోపై అందరిలో చైతన్యం రావాలని పేర్కొంటున్నారు.

బాలల హక్కులు..

బాలలు కూడా మనుషులే, మానవహక్కులన్నీ వారికీ వర్తిస్తాయి. పిల్లలను జాతీయ సంపదగా పరిగణించాలి. ప్రతి బిడ్డా గౌరవంగా సామరస్య వాతావరణంలో పెరగాలి. బాల్యాన్ని సంరక్షించాలనే సంకల్పంతో బాలలకు కొన్ని హక్కులు కల్పించారు.

1 ప్రొవిజన్(పొందేహక్కు) : బాలలు తమకు సముచిత జీవనస్థాయి ఆరోగ్య, రక్షణ, విద్యా సేవలు పొందే హక్కు.

2 ప్రొటెక్షన్(రక్షణ హక్కు) : వేధింపులు, నిర్లక్ష్యం, దోపిడీ, వివక్ష నుంచి రక్షణ పొందే హక్కు.

3 పార్టిసిపేషన్(పాల్గొనే హక్కు) : పిల్లలు సమాజ కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు.

హక్కులపై మొదటి అంతర్జాతీయ ఒప్పందం..

ఐక్య రాజ్యసమితి 1989లో బాలల హక్కులపై చట్టబద్ధమైన అంతర్జాతీయ ఒప్పందం 'కన్వెన్షన్ ఆఫ్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్' తీసుకు వచ్చారు. ఇందులో బాలలకు పౌర, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కుల లాంటి మానవ హక్కులను అన్నింటినీ చేర్చారు. వీటి అమలును 'కమిటీ ఆన్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్' పర్యవేక్షిస్తుంది. ఈ ఒప్పందం ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి వివక్ష చూపకపోవడం, బాలల ప్రయోజనాన్ని కాపాడడం, జీవనం, అభివృద్ధి హక్కులు. బాలలపై ప్రభావం చూపే నిర్ణయాలకు సంబంధించి బాలల (వారి వయస్సు, పరిణతిని బట్టి) ఉద్దేశాలను పరిగణలోకి తీసుకోవడం వంటి హక్కులు ఉన్నాయి. బాలల హక్కులపై మొదటి అంతర్జాతీయ ఒప్పందం 'UNCRC'ని ప్రపంచ దేశాలన్నీ పాటిస్తున్నాయి. ఈ ఒప్పందంలో 54 ఆర్టికల్స్, రెండు ఐచ్ఛిక నియమావళులు చేర్చారు. ఈ హక్కులను కింది నాలుగు అంశాల్లో వివరించారు

జీవించే హక్కు : పిల్లలకు ఉండే జీవించే హక్కు కిందకు కనీస అవసరాలైన పోషణ, తల దాచుకోవడానికి గూడు, కనీస జీవనమివ్వడంతో పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండాలి.

అభివృద్ధి హక్కు : పిల్లలు విద్య, ఆటలు, విరామం, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాచారం తెలుసుకునే హక్కులు, స్వేచ్ఛగా ఆలోచించే హక్కు, అభీష్టానికి అనుగుణంగా నడుచుకునే హక్కు, మత స్వేచ్ఛను ఈ హక్కు కల్పిస్తుంది.

రక్షణ హక్కు : పిల్లలను అన్ని రకాల దుర్వినియోగాలు, నిర్లక్ష్యం, దోపిడీల నుంచి రక్షణ కల్పిస్తుంది. శరణార్థులుగా వచ్చిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ. నేర విచారణ వ్యవస్థలో పిల్లలకు రక్షణ, ఉద్యోగాల్లో పిల్లలకు భద్రత, దోపిడీ, వేధింపులకు గురైన బాలలకు రక్షణ, పునరావాస కల్పన ఈ హక్కు ద్వారా వస్తాయి.

పాల్గొనే హక్కు : పిల్లలు తమ సొంత జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై భావాలను, ఉద్దేశాలను వ్యక్తీకరించే స్వేచ్ఛను, సంఘాలలో చేరేందుకు, శాంతి యుతంగా సమావేశం అయ్యేందుకు ఈ హక్కు తోడ్పడుతుంది. ప్రభుత్వాలు తమ గోడు పట్టించుకోనప్పుడు యూఎన్‌సీఆర్‌సీ (యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్) సహాయం చేస్తుంది.

పీఓఎస్‌సీఓ (పోక్సో)

లైంగిక నేరాల నుంచి పిల్లలను రక్షించే చట్టం పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ ఆక్ట్)ను 2012లో ప్రభుత్వం రూపొందించింది. ఈ చట్టం దేశమంతటికీ వర్తిస్తుంది. 18సంవత్సరాలలోపు కలిగిన బాలురు/బాలికలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టం 2012, నవంబర్ 14 నుంచి అమల్లోకి వచ్చింది.

బాలలు/బాలురకు అనుకూల విధానాలు

- లైంగికదాడి బాధిత బాలుడు/బాలికను ఒకసారి మాత్రమే స్నేహపూరిత వాతావరణంలో ప్రశ్నించాలి.
- రాత్రి సమయాల్లో బాలలను పోలీస్ స్టేషన్లో నిర్బంధించరాదు.
- బాలుడు/బాలిక తన నోటితో చెప్పిన దాన్ని వాంగ్మూలంగా నమోదు చేయాలి.
- విచారణ సమయంలో బాలలకు తరచూ విరామ సమయం ఇవ్వాలి.
- విచారణ నిమిత్తం బాలుడు/బాలికను పదేపదే పిలువరాదు.
- పిల్లలకు తెలియని తనం, అమాయకత్వాలను దృష్టిలో పెట్టుకొని నేరాలకు సంబంధించి రుజువు చేసుకునే భారం నిందితుడిపైనే ఉంచింది.
- ప్రత్యేక కోర్టు అనుమతి లేకుండా బాధిత బాలుడు/బాలిక పేరు, గుర్తింపులను పత్రికలు వెల్లడించడం నిషేధం.
- చట్ట అవగాహనకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలి.

పాఠశాల... పోక్సో చట్టం

పిల్లలు విద్యాభ్యాసన కాలంలో భద్రమైన రక్షిత వాతావరణంలో ఉండడం అనేది చాలాకీలకం. పిల్లలు తమ వ్యక్తిత్వం రూపుదిద్దుకునే మొదటి 12 సంవత్సరాలు పాఠశాలలోనే గడుపుతారు. పిల్లల జీవితంలో ఇల్లు తర్వాత మమేకమైపోయేది వారి పాఠశాల మాత్రమే.

పోక్సో చట్టం.. విద్యా నిపుణులు

పిల్లల కౌమార దశలో ఉన్న రోజుల్లో ఎక్కువ కాలం పాఠశాలలోనే గడుపుతారు. ఇతరుల కంటే విద్యా నిపుణుల (ఉపాధ్యాయులతో కలిపి)కే పిల్లలతో కలిసి గడిపే సమయం ఎక్కువ ఉంటుంది. పిల్లలతో సన్నిహిత, స్థిర సంబంధాలను కలిగి ఉండడం, పిల్లలకు సలహా, సహకారాలు అందించగల ప్రత్యేక అవకాశం పాఠశాల సిబ్బందికే ఉంటుంది. పిల్లల్లో ఆత్మవిశ్వాసం రూపుదిద్దుకునే ప్రదేశం పాఠశాల మాత్రమే. లైంగిక దాడికి గురైన పిల్లల్లో జరిగే అంతర్గత సంఘర్షణ వారి శకి సామర్థ్యాలపై ప్రభావం చూపి అభ్యసన స్థాయిని తగ్గిస్తుంది.

ప్రవర్తనలో మార్పు.. విద్యా నిపుణులు..

లైంగిక వేధింపులకు గురైన పిల్లల్లో మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, లైంగిక వేధింపులు, దాడి, ప్రయత్నం, ప్రేరేపణ జరిగినప్పుడు, జరుగుతున్నప్పుడు అనుమానం కలిగిన ఏ వ్యక్తి అయినా తప్పని సరిగా ఫిర్యాదు చేయాలి. పిల్లల విషయంలో తప్పని సరి కాదు. నేరం గురించి తెలిసినా ఫిర్యాదు చేయకుంటే ఆరు నెలల వరకు శిక్ష లేదా జరిమానా లేదా రెండు విధించే అవకాశముంది. కేసు గురించి స్పెషల్ జువైనెల్ పోలీస్ యూనిట్ లేదా స్థానిక పోలీసులకు ఉచితంగా ఫిర్యాదు చేయవచ్చు. టోల్ ఫ్రీ నం.1098లో సంప్రదించవచ్చు. పిల్లల హక్కుల రక్షణ, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో) అమలుపై ప్రజల్లో చైతన్యం కలిగించే దిశగా రాష్ట్ర పోలీస్ శాఖ అన్ని శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు అవగాహన సదస్సులను నిర్వహించింది. పాఠశాలలో విద్యార్థుల భద్రతకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు.


చిన్నారులను గమనిస్తూ ఉండాలి..



హింసకు, లైంగిక దాడికి గురైన పిల్లలు స్వీయ గౌరవాన్ని పెంపొందించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. వ్యతిరేక భావనలు, కుంగుబాటుకు గురవుతారు. పాఠశాలలో పిల్లల ప్రవర్తన ఆక్షేపణీయంగా భరించరాని కష్టంగా ఉన్నా వారికి వీలైనంత మద్దతు అందించాలి. స్కూల్ నుంచి సస్పెండ్ చేయడం లేదా, పంపించివేయడం చేస్తే పిల్లలు డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదముంది. సామాజిక చైతన్యానికి అందరమూ చేయిచేయీ కలపాల్సిన అవసరముంది. బాలలపై లైంగిక వేధింపులు, నేరాలను తరిమికొట్టేందుకు 'జాగో బదలో, బోలో' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

-డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి, సైకాలజిస్టు, ఫ్యామిలీ కౌన్సెలర్ రిసోర్స్ పర్సన్

పోక్సో ఇన్‌బాక్స్





అంబేద్కర్ స్టేడియం ఆవరణలోని స్విమ్మింగ్ పూల్‌లో సాధన చేస్తున్న సాయి

స్విమ్మింగ్.. రెజ్లింగ్‌లో కింగ్

- ఎన్‌సీసీ కేడెట్‌గా, డ్యాన్సర్‌గా సత్తా
- విభిన్న రంగాల్లో రాణిస్తున్న సాయితరుణ్
- జాతీయస్థాయిలో పతకాల పంట
- కన్నారం కుర్రాడికి పలువురి ప్రశంస

ఒక్క అంశంలో కాదు.. ఆ కుర్రాడు స్విమ్మింగ్.. రెజ్లింగ్.. ఎన్‌సీసీ.. డ్యాన్స్.. ఇలా నాలుగింట్లో విశేష ప్రతిభ చూపుతూ పలువురి మన్ననలు పొందుతున్నాడు కరీంనగర్‌లోని భగత్‌నగర్‌కు చెందిన తన్నీరు సాయితరుణ్. అంతే కాకుండా జాతీయస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకువస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

-కరీంనగర్ స్పోర్ట్స్



గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న సాయితరుణ్



రెజ్లింగ్‌లో ..

కరీంనగర్ భగత్‌నగర్‌కు చెందిన తన్నీరు సాయితరుణ్ అంతర్గతంగా సహజ ప్రతిభ వెరసి నైపుణ్యం ఉన్న ఆటగాడిగా ఎదిగాడు . బాల్యం నుంచి ఆటలపై ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు లావణ్యలత, మాధవరావు స్టేడియం సమీపాన ఇంట్లో అద్దెకుంటున్నారు. వీరి ఉత్సాహానికి స్విమ్మింగ్ కోచ్ రాజవీరు, సంపత్ ప్రోత్సాహం తోడవడంతో స్వల్ప వ్యవధిలో స్విమ్మింగ్‌లో అనూహ్య ప్రతిభ చూపుతున్నాడు. సాయికిరణ్ ఇప్పటివరకు 15 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని, 5 స్వర్ణాలు, 9 రజత, 12 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. స్విమ్మింగ్‌లో 50 మీటర్ల ఫ్రీ స్టయిల్, బటర్‌ఫ్లై విభాగంలో రాణిస్తూ పలుసార్లు జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణకు ప్రాతినిథ్యం వహించాడు. 2015లో కోల్‌కతా, 2016 రాజ్‌కోట్(గుజరాత్)లో జరిగిన స్కూల్ నేషనల్స్‌లో పాల్గొన్నాడు. 2015లో కేరళలో జరిగిన దక్షిణ భారత పోటీలు 2016లో బెంగుళూర్‌లో జరిగిన జూనియర్ నేషనల్స్‌లో రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహించాడు. ఈ నెల 26 నుంచి ఢిల్లీలో జరుగుతున్న స్కూల్ నేషనల్స్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటున్నాడు.

రెజ్లింగ్‌లో హవా..

ఓ వైపు స్విమ్మింగ్‌లో అద్వితీయంగా రాణిస్తూనే రెజ్లింగ్‌పై ఉన్న ఆసక్తితో కోచ్ అశోక్‌వద్ద శిక్షణ పొందాడు సాయి తరుణ్. కఠినమైన గ్రీకో రోమన్‌లో జిల్లా స్థాయిలో స్వర్ణం సాధించాడు. ఈ నెల 10 నుంచి 12 వరకు కామారెడ్డి జిల్లాలో జరిగిన అంతర్ జిల్లా రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని, పసిడి పతకం సొంతం చేసుకున్నాడు. అలాగే, ఇటీవల మహారాష్ట్రలోని ధూలే జరిగిన జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్నప్పటికీ తృటిలో పతక అవకాశాలను చేజార్చుకున్నాడు.

ఎన్‌సీసీలో చురుగ్గా..

కేవలం క్రీడల్లోనేగాక దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచే ఎన్‌సీసీలో 8వ తరగతి నుంచి శిక్షణ పొందుతున్నాడు. నృత్యంపై ఉన్న అభిరుచితో స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పలు ప్రదర్శనలు చేసి మంత్రి ఈటల రాజేందర్, కలెక్టర్ సర్ఫరాజ్‌అహ్మద్ నుంచి ప్రశంసలు అందుకున్నాడు. నాలుగు అంశాల్లో సత్తాచాటుతూ భవిష్యత్ ఆశాకిరణంలా ఎదుగుతున్న సాయితరుణ్‌ను ప్రముఖులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

నేవీలో స్థిరపడతా...



ప్రస్తుతం ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న. నాలుగు అంశాల్లో సత్తా చాటడం ఆనందంగా ఉంది. నిత్యం శ్రమించి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తా. క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదిగి, నేవీలో ఉద్యోగిగా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

-సాయితరుణ్



మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

ఉన్నత విద్యకు ఇదే ప్రోత్సాహం

- ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు సర్కారు తీపికబురు
- నీట్, జేఈఈలో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ప్రైవేటుకు దీటుగా నిలవాలని ఆదేశాలు
- వంద మందికి అవకాశం
- ఉమ్మడి జిల్లా కేంద్రంలో శిక్షణ కేంద్రం
- రెండు నెలల పాటు తర్ఫీదు
- మార్చి 19నుంచి తరగతులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు రాష్ట్ర సర్కారు తీపి కబురు అందించింది. ప్రతిభ, పట్టుదల ఉండి ఉన్నత చదువుల కోసం శిక్షణ తీసుకోలేని వారికి నీట్, జేఈఈ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆసక్తి ఉన్న వందమందిని ఎంపిక చేయాలని ఆదేశాలు రాగా, ఇప్పటికే విద్యాధికారుల బృందం రంగంలోకి దిగింది. మార్చి 19 నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రంలో తరగతులు ప్రారంభం కానుండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. - మంథని, నమస్తే తెలంగాణ

కళాశాల విద్య బలోపేతమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం మరో నిర్ణయం తీసుకుంది. ప్రైవేటుకు దీటుగా పోటీ పరీక్షల్లో రాణించేందుకు నీట్, జేఈఈల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత చదువుల కోసం పోటీపరీక్షలు రాయడం తప్పనిసరిగా మారింది. నేటి పోటీ ప్రపంచంలో అందులో ఉత్తీర్ణత కావడం కష్టమే. ఆర్థికంగా ఉన్న వారి పిల్లలు కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదువుతుంటారు. విద్యా సంవత్సరం ఆరంభం నుంచే ఇంటర్మీడియెట్ తర్వాత ఉన్నత చదువులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీంతో ఆయా కళాశాలల విద్యార్థులే ఎక్కువ శాతం నీట్, జేఈఈ తదితరాల్లో సీట్లు సాధించగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కళాశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి మెరికల్లా తయారు చేసేందుకు ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది. ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులకు నీట్ జేఈఈ ఉచిత శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ..

ఇంటర్ విద్యార్థులకు గొప్ప భవిష్యత్ ఇవ్వాలని సంకల్పించిన ప్రభుత్వం రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి 50 మంది బాలురు, మరో 50 మంది బాలికలు మొత్తంగా 1000 మందికి తొలి విడత శిక్షణ ఇవ్వాలని నిర్ణయం జరిగింది. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎనిమిది బాలికల జూనియర్ కళాశాలలు, 50 జూనియర్ కళాశాలలు ఉండగా, 100 మందిని ఎంపిక చేయనున్నారు. వారందరికీ కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ ఇచ్చేందుకు ఇంటర్ విద్య ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మార్చి 19నుంచి తరగతులు ప్రారంభం..

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ప్రభుత్వ ఇంటర్ కళాశాలల విద్యార్థులకు శిక్షణ తరగతులు మార్చి 19నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయాన్ని కల్పిస్తారు. తరగతుల్లో ఉచితంగా బోధించేందుకు ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రిన్సిపాళ్లు, అధ్యాపక సంఘాల నాయకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం విశేషం. రెండు నెలల పాటు జరిగే ఈ శిక్షణకు జిల్లాలో ఆసక్తి ఉన్న విద్యార్థుల జాబితా పంపాలని ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కమిషనర్ అశోక్ ఉత్తర్వులు జారీ చేయగా, ఇప్పటికే రంగంలోకి దిగిన ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు జాబితా రూపొందించే పనిలో పడ్డారు.

తొలి విడత 100మందికి..


ఇంటర్మీడియెట్ విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం పదో తరగతిలో సాధించిన జీపీఏ ఆధారంగా మెరిట్ విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఒక్కో ఉమ్మడి జిల్లా నుంచి 100 మందికి అవకాశం కల్పించాలని నిర్ణయించడంతో తొలి విడతలో 50 మంది బాలికలు, 50 మంది బాలురకు ప్రాధాన్యం ఇస్తారు. ఇప్పటి వరకు జిల్లాల్లో ఉన్నతంగా చదువుతున్న మెరిట్ విద్యార్థులపై వల వేసి తమ కాలేజీలకు గొప్ప పేరు తెచ్చుకొంటున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఈ నిర్ణయంతో కాస్త అడ్డుకట్ట పడినట్లే అని చెప్పుకోవచ్చు.

ఇదో గొప్ప అవకాశం



నీట్, జేఈఈలో చక్కని ప్రతిభను చాటేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఇదో గొప్ప అవకాశం. మెరిట్ విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ కళాశాల విద్యార్థులందరికీ ఇలాంటి శిక్షణ ఇస్తామని ఇటీవలె విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి వెల్లడించడం శుభపరిణామం. ఇంటర్ విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నది.

-జిల్లా ఇంటర్ విద్యాధికారి బీనారాణి



బాల్యానికి భరోసానిద్దాం..

- మనిషి జీవితంలో వెలకట్టలేనిది బాల్యం
- సేచ్ఛగా ఎదిగేలా బాటలు వేద్దాం
- హింస, లైంగిక వేధింపుల నుంచి రక్షిద్దాం
- పిల్లల రక్షణ చట్టం (పోక్సో) పై చైతన్యం చేద్దాం
- సమాజంలో మార్పు తీసుకొద్దాం

పాపం బాలలు! అభం శుభం తెలియని చిన్నారులు. నోరెత్తలేరు. ఎదురుతిరగలేరు. జరిగిన అన్యాయాన్ని ఎవరికీ చెప్పకోలేరు. ఈ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మృగాళ్లు రెచ్చిపోతున్నారు. మంచితనం ముసుగులో వేధిస్తున్నారు. హింస, లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ఇలా దగా పడిన పిల్లలంతా అభద్రతాభావంతో, కలత చెందిన మనస్తత్వంతో ఎదుగుతారు. సమాజంపై ఏహ్యాభావం పెంచుకొని భవిష్యత్‌లో సమాజవ్యతిరేకులుగా మారుతారు. ఇలాంటి వారే ఉన్మాదులుగా, శాడిస్టులుగా, తీవ్రవాదులుగా మారే ప్రమాదమున్నది. అందుకే మనిషి జీవితంలో విలువైన బాల్యానికి భరోసా ఇవ్వాల్సిన అవసమున్నది. పిల్లల రక్షణ చట్టం పోక్సోపై అందరిలో చైతన్యం తేవాల్సి ఉన్నది.

- జగిత్యాల, నమస్తే తెలంగాణ



ఇటీవల ఓ యువకుడు ఆరేళ్ల చిన్నారిని చాక్లెట్ ఇస్తానని నమ్మించి నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టి లైంగికదాడి చేసిన ఘటన రాష్ట్రమంతటినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దారుణం పిల్లల సంరక్షణను ప్రశ్నార్థకం చేసింది. పిల్లల శరీర భాగాలతో వికృత చేష్టలకు పాల్పడే చీడ పురుగులు సమాజంలో కోకొల్లలుగా ఉన్నారు. అలాంటి వారి వేధింపులు, దాడులకు బలైన పిల్లలు అభద్రతాభావంలో పెరుగుతారు. సమాజంపైనే అసహ్యం పెంచుకొని, ఒంటరితనాన్ని అలవాటు చేసుకొని క్రమంగా శాడిస్టులుగా, తీవ్రవాదులుగా, ఉన్మాదులుగా మారుతుంటారు. అందుకే పెద్దలు కళ్లుతెరవాలని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. పిల్లల రక్షణ చట్టం పోక్సోపై అందరిలో చైతన్యం రావాలని పేర్కొంటున్నారు.

బాలల హక్కులు..

బాలలు కూడా మనుషులే, మానవహక్కులన్నీ వారికీ వర్తిస్తాయి. పిల్లలను జాతీయ సంపదగా పరిగణించాలి. ప్రతి బిడ్డా గౌరవంగా సామరస్య వాతావరణంలో పెరగాలి. బాల్యాన్ని సంరక్షించాలనే సంకల్పంతో బాలలకు కొన్ని హక్కులు కల్పించారు.

1 ప్రొవిజన్(పొందేహక్కు) : బాలలు తమకు సముచిత జీవనస్థాయి ఆరోగ్య, రక్షణ, విద్యా సేవలు పొందే హక్కు.

2 ప్రొటెక్షన్(రక్షణ హక్కు) : వేధింపులు, నిర్లక్ష్యం, దోపిడీ, వివక్ష నుంచి రక్షణ పొందే హక్కు.

3 పార్టిసిపేషన్(పాల్గొనే హక్కు) : పిల్లలు సమాజ కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు.

హక్కులపై మొదటి అంతర్జాతీయ ఒప్పందం..

ఐక్య రాజ్యసమితి 1989లో బాలల హక్కులపై చట్టబద్ధమైన అంతర్జాతీయ ఒప్పందం 'కన్వెన్షన్ ఆఫ్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్' తీసుకు వచ్చారు. ఇందులో బాలలకు పౌర, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కుల లాంటి మానవ హక్కులను అన్నింటినీ చేర్చారు. వీటి అమలును 'కమిటీ ఆన్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్' పర్యవేక్షిస్తుంది. ఈ ఒప్పందం ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవి వివక్ష చూపకపోవడం, బాలల ప్రయోజనాన్ని కాపాడడం, జీవనం, అభివృద్ధి హక్కులు. బాలలపై ప్రభావం చూపే నిర్ణయాలకు సంబంధించి బాలల (వారి వయస్సు, పరిణతిని బట్టి) ఉద్దేశాలను పరిగణలోకి తీసుకోవడం వంటి హక్కులు ఉన్నాయి. బాలల హక్కులపై మొదటి అంతర్జాతీయ ఒప్పందం 'UNCRC'ని ప్రపంచ దేశాలన్నీ పాటిస్తున్నాయి. ఈ ఒప్పందంలో 54 ఆర్టికల్స్, రెండు ఐచ్ఛిక నియమావళులు చేర్చారు. ఈ హక్కులను కింది నాలుగు అంశాల్లో వివరించారు

జీవించే హక్కు : పిల్లలకు ఉండే జీవించే హక్కు కిందకు కనీస అవసరాలైన పోషణ, తల దాచుకోవడానికి గూడు, కనీస జీవనమివ్వడంతో పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండాలి.

అభివృద్ధి హక్కు : పిల్లలు విద్య, ఆటలు, విరామం, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాచారం తెలుసుకునే హక్కులు, స్వేచ్ఛగా ఆలోచించే హక్కు, అభీష్టానికి అనుగుణంగా నడుచుకునే హక్కు, మత స్వేచ్ఛను ఈ హక్కు కల్పిస్తుంది.

రక్షణ హక్కు : పిల్లలను అన్ని రకాల దుర్వినియోగాలు, నిర్లక్ష్యం, దోపిడీల నుంచి రక్షణ కల్పిస్తుంది. శరణార్థులుగా వచ్చిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ. నేర విచారణ వ్యవస్థలో పిల్లలకు రక్షణ, ఉద్యోగాల్లో పిల్లలకు భద్రత, దోపిడీ, వేధింపులకు గురైన బాలలకు రక్షణ, పునరావాస కల్పన ఈ హక్కు ద్వారా వస్తాయి.

పాల్గొనే హక్కు : పిల్లలు తమ సొంత జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై భావాలను, ఉద్దేశాలను వ్యక్తీకరించే స్వేచ్ఛను, సంఘాలలో చేరేందుకు, శాంతి యుతంగా సమావేశం అయ్యేందుకు ఈ హక్కు తోడ్పడుతుంది. ప్రభుత్వాలు తమ గోడు పట్టించుకోనప్పుడు యూఎన్‌సీఆర్‌సీ (యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్) సహాయం చేస్తుంది.

పీఓఎస్‌సీఓ (పోక్సో)

లైంగిక నేరాల నుంచి పిల్లలను రక్షించే చట్టం పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ ఆక్ట్)ను 2012లో ప్రభుత్వం రూపొందించింది. ఈ చట్టం దేశమంతటికీ వర్తిస్తుంది. 18సంవత్సరాలలోపు కలిగిన బాలురు/బాలికలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ చట్టం 2012, నవంబర్ 14 నుంచి అమల్లోకి వచ్చింది.

బాలలు/బాలురకు అనుకూల విధానాలు

- లైంగికదాడి బాధిత బాలుడు/బాలికను ఒకసారి మాత్రమే స్నేహపూరిత వాతావరణంలో ప్రశ్నించాలి.
- రాత్రి సమయాల్లో బాలలను పోలీస్ స్టేషన్లో నిర్బంధించరాదు.
- బాలుడు/బాలిక తన నోటితో చెప్పిన దాన్ని వాంగ్మూలంగా నమోదు చేయాలి.
- విచారణ సమయంలో బాలలకు తరచూ విరామ సమయం ఇవ్వాలి.
- విచారణ నిమిత్తం బాలుడు/బాలికను పదేపదే పిలువరాదు.
- పిల్లలకు తెలియని తనం, అమాయకత్వాలను దృష్టిలో పెట్టుకొని నేరాలకు సంబంధించి రుజువు చేసుకునే భారం నిందితుడిపైనే ఉంచింది.
- ప్రత్యేక కోర్టు అనుమతి లేకుండా బాధిత బాలుడు/బాలిక పేరు, గుర్తింపులను పత్రికలు వెల్లడించడం నిషేధం.
- చట్ట అవగాహనకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలి.

పాఠశాల... పోక్సో చట్టం

పిల్లలు విద్యాభ్యాసన కాలంలో భద్రమైన రక్షిత వాతావరణంలో ఉండడం అనేది చాలాకీలకం. పిల్లలు తమ వ్యక్తిత్వం రూపుదిద్దుకునే మొదటి 12 సంవత్సరాలు పాఠశాలలోనే గడుపుతారు. పిల్లల జీవితంలో ఇల్లు తర్వాత మమేకమైపోయేది వారి పాఠశాల మాత్రమే.

పోక్సో చట్టం.. విద్యా నిపుణులు

పిల్లల కౌమార దశలో ఉన్న రోజుల్లో ఎక్కువ కాలం పాఠశాలలోనే గడుపుతారు. ఇతరుల కంటే విద్యా నిపుణుల (ఉపాధ్యాయులతో కలిపి)కే పిల్లలతో కలిసి గడిపే సమయం ఎక్కువ ఉంటుంది. పిల్లలతో సన్నిహిత, స్థిర సంబంధాలను కలిగి ఉండడం, పిల్లలకు సలహా, సహకారాలు అందించగల ప్రత్యేక అవకాశం పాఠశాల సిబ్బందికే ఉంటుంది. పిల్లల్లో ఆత్మవిశ్వాసం రూపుదిద్దుకునే ప్రదేశం పాఠశాల మాత్రమే. లైంగిక దాడికి గురైన పిల్లల్లో జరిగే అంతర్గత సంఘర్షణ వారి శకి సామర్థ్యాలపై ప్రభావం చూపి అభ్యసన స్థాయిని తగ్గిస్తుంది.

ప్రవర్తనలో మార్పు.. విద్యా నిపుణులు..

లైంగిక వేధింపులకు గురైన పిల్లల్లో మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, లైంగిక వేధింపులు, దాడి, ప్రయత్నం, ప్రేరేపణ జరిగినప్పుడు, జరుగుతున్నప్పుడు అనుమానం కలిగిన ఏ వ్యక్తి అయినా తప్పని సరిగా ఫిర్యాదు చేయాలి. పిల్లల విషయంలో తప్పని సరి కాదు. నేరం గురించి తెలిసినా ఫిర్యాదు చేయకుంటే ఆరు నెలల వరకు శిక్ష లేదా జరిమానా లేదా రెండు విధించే అవకాశముంది. కేసు గురించి స్పెషల్ జువైనెల్ పోలీస్ యూనిట్ లేదా స్థానిక పోలీసులకు ఉచితంగా ఫిర్యాదు చేయవచ్చు. టోల్ ఫ్రీ నం.1098లో సంప్రదించవచ్చు. పిల్లల హక్కుల రక్షణ, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో) అమలుపై ప్రజల్లో చైతన్యం కలిగించే దిశగా రాష్ట్ర పోలీస్ శాఖ అన్ని శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు అవగాహన సదస్సులను నిర్వహించింది. పాఠశాలలో విద్యార్థుల భద్రతకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు.


చిన్నారులను గమనిస్తూ ఉండాలి..



హింసకు, లైంగిక దాడికి గురైన పిల్లలు స్వీయ గౌరవాన్ని పెంపొందించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. వ్యతిరేక భావనలు, కుంగుబాటుకు గురవుతారు. పాఠశాలలో పిల్లల ప్రవర్తన ఆక్షేపణీయంగా భరించరాని కష్టంగా ఉన్నా వారికి వీలైనంత మద్దతు అందించాలి. స్కూల్ నుంచి సస్పెండ్ చేయడం లేదా, పంపించివేయడం చేస్తే పిల్లలు డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదముంది. సామాజిక చైతన్యానికి అందరమూ చేయీచేయీ కలపాల్సిన అవసరముంది. బాలలపై లైంగిక వేధింపులు, నేరాలను తరిమికొట్టేందుకు 'జాగో బదలో, బోలో' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

-డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి, సైకాలజిస్టు, ఫ్యామిలీ కౌన్సెలర్ రిసోర్స్ పర్సన్

పోక్సో ఇన్‌బాక్స్





అంబేద్కర్ స్టేడియం ఆవరణలోని స్విమ్మింగ్ పూల్‌లో సాధన చేస్తున్న సాయి

స్విమ్మింగ్.. రెజ్లింగ్‌లో కింగ్

- ఎన్‌సీసీ కేడెట్‌గా, డ్యాన్సర్‌గా సత్తా
- విభిన్న రంగాల్లో రాణిస్తున్న సాయితరుణ్
- జాతీయస్థాయిలో పతకాల పంట
- కన్నారం కుర్రాడికి పలువురి ప్రశంస

ఒక్క అంశంలో కాదు.. ఆ కుర్రాడు స్విమ్మింగ్.. రెజ్లింగ్.. ఎన్‌సీసీ.. డ్యాన్స్.. ఇలా నాలుగింట్లో విశేష ప్రతిభ చూపుతూ పలువురి మన్ననలు పొందుతున్నాడు కరీంనగర్‌లోని భగత్‌నగర్‌కు చెందిన తన్నీరు సాయితరుణ్. అంతే కాకుండా జాతీయస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకువస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

-కరీంనగర్ స్పోర్ట్స్



గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న సాయితరుణ్



రెజ్లింగ్‌లో ..

కరీంనగర్ భగత్‌నగర్‌కు చెందిన తన్నీరు సాయితరుణ్ అంతర్గతంగా సహజ ప్రతిభ వెరసి నైపుణ్యం ఉన్న ఆటగాడిగా ఎదిగాడు . బాల్యం నుంచి ఆటలపై ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు లావణ్యలత, మాధవరావు స్టేడియం సమీపాన ఇంట్లో అద్దెకుంటున్నారు. వీరి ఉత్సాహానికి స్విమ్మింగ్ కోచ్ రాజవీరు, సంపత్ ప్రోత్సాహం తోడవడంతో స్వల్ప వ్యవధిలో స్విమ్మింగ్‌లో అనూహ్య ప్రతిభ చూపుతున్నాడు. సాయికిరణ్ ఇప్పటివరకు 15 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని, 5 స్వర్ణాలు, 9 రజత, 12 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. స్విమ్మింగ్‌లో 50 మీటర్ల ఫ్రీ స్టయిల్, బటర్‌ఫ్లై విభాగంలో రాణిస్తూ పలుసార్లు జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించాడు. 2015లో కోల్‌కతా, 2016 రాజ్‌కోట్(గుజరాత్)లో జరిగిన స్కూల్ నేషనల్స్‌లో పాల్గొన్నాడు. 2015లో కేరళలో జరిగిన దక్షిణ భారత పోటీలు 2016లో బెంగుళూర్‌లో జరిగిన జూనియర్ నేషనల్స్‌లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాడు. ఈ నెల 26 నుంచి ఢిల్లీలో జరుగుతున్న స్కూల్ నేషనల్స్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటున్నాడు.

రెజ్లింగ్‌లో హవా..

ఓ వైపు స్విమ్మింగ్‌లో అద్వితీయంగా రాణిస్తూనే రెజ్లింగ్‌పై ఉన్న ఆసక్తితో కోచ్ అశోక్‌వద్ద శిక్షణ పొందాడు సాయి తరుణ్. కఠినమైన గ్రీకో రోమన్‌లో జిల్లా స్థాయిలో స్వర్ణం సాధించాడు. ఈ నెల 10 నుంచి 12 వరకు కామారెడ్డి జిల్లాలో జరిగిన అంతర్ జిల్లా రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని, పసిడి పతకం సొంతం చేసుకున్నాడు. అలాగే, ఇటీవల మహారాష్ట్రలోని ధూలే జరిగిన జాతీయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్నప్పటికీ తృటిలో పతక అవకాశాలను చేజార్చుకున్నాడు.

ఎన్‌సీసీలో చురుగ్గా..

కేవలం క్రీడల్లోనేగాక దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచే ఎన్‌సీసీలో 8వ తరగతి నుంచి శిక్షణ పొందుతున్నాడు. నృత్యంపై ఉన్న అభిరుచితో స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పలు ప్రదర్శనలు చేసి మంత్రి ఈటల రాజేందర్, కలెక్టర్ సర్ఫరాజ్‌అహ్మద్ నుంచి ప్రశంసలు అందుకున్నాడు. నాలుగు అంశాల్లో సత్తాచాటుతూ భవిష్యత్ ఆశాకిరణంలా ఎదుగుతున్న సాయితరుణ్‌ను ప్రముఖులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

నేవీలో స్థిరపడతా...



ప్రస్తుతం ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న. నాలుగు అంశాల్లో సత్తా చాటడం ఆనందంగా ఉంది. నిత్యం శ్రమించి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తా. క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదిగి, నేవీలో ఉద్యోగిగా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

-సాయితరుణ్

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System
11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
M CUBE - అత్తాపూర్ 1.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15		విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15		అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

ఏసీపీ విచారణ

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌కు చెందిన బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారనే ఫిర్యాదుపై పెద్దపల్లి ఏసీపీ హబీబ్‌ఖాన్ గురువారం విచారణ చేపట్టారు. కదంబాపూర్ గుట్టల్లో నెలరోజుల క్రితం కట్టెలు ఏరేందుకు వెళ్లిన బాలికపై, అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బండి శ్రీనివాస్, పెద్ది నగేష్ అత్యాచారానికి పాల్పడ్డారని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. ఏసీపీ అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అత్యాచారం దృశ్యాలను సెల్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయడాన్ని ఏసీపీ తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇంకా ఎవరి ప్రమేయం ఉన్నదనే కోణంలో సాక్ష్యులను విచారిస్తున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

పశు వైద్యశిబిరం

పాలకుర్తి: కన్నాలలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ అధికారులు గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. 1128 పశువులకు వైద్యపరీక్షలు చేసి, 51 మంది రైతులకు పశువుల దాణా, గడ్డి విత్తనాల ప్యాకెట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దేవీ స్రవంతి, లక్ష్మీనర్సయ్య, నాయకులు తిరుపతి, వైద్యాధికారులు ఖాన్, కళ్యాణ్ ఉన్నారు.

రేపటి నుంచే జలవిహారం..

- కోటిలింగాలలో శనివారం బోటింగ్ ప్రారంభం
- ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్
- కోటేశ్వరాలయం వద్ద ఏర్పాట్ల పరిశీలన



కోటిలింగాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న చీఫ్‌విప్

వెల్గటూర్ : చారిత్రక ప్రదేశం కోటిలింగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈనెల 6న కోటిలింగాలలో శాతకర్ణి, పులోమావి పేరిట బోట్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఈ మేరకు ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. బోట్ల ప్రారంభోత్సవానికి మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఈటల రాజేందర్, పర్యాటకశాఖ చైర్మన్ పేర్వారం రాములు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

విజయవంతం చేయాలి

ప్రారంభోత్సవం రోజున బోట్లను ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యాటకుల సందర్శనార్థం నడిపించాలని పేర్కొన్నారు. సంబంధిత ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం ఎంపీపీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ ముల్కాల గంగారాం, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యం, నాయకులు వెంకటేశ్, గంగరాజం, తిరుపతి, శంకరయ్య, సురేశ్ తదితరులున్నారు.

హెడ్‌కానిస్టేబుల్‌కు ఏఎస్ఐగా పదోన్నతి



రాజయ్యను అభినందిస్తున్న పెద్దపల్లి సీఐ ఎడ్ల మహేశ్

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వై రాజయ్య ఏఎస్ఐగా పదోన్నతి పొందడంతో పెద్దపల్లి సీఐ ఎడ్ల మహేశ్ గురువారం స్టార్స్ అందజేసి, అభినందించారు. 1989 బ్యాచ్‌కు చెందిన రాజయ్య 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందగా 2018లో ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ నెల 31న పదవీవిరమణ పొందనున్నారు. పదోన్నతి రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

బీరుబాటిల్‌లో చెత్త

పాలకుర్తి: కన్నాల జీడీనగర్‌లోని మద్యం దుకాణంలో కన్నాల బోడగుట్టపల్లికి చెందిన మత్యాల రాయలింగు గురువారం కొనుగోలు చేసిన ఓ బీరుబాటిల్లో చెత్త వచ్చింది. రాయలింగు మిత్రులతో కలిసి మద్యం దుకాణానికి వెళ్లి బీర్ బాటిల్ కొనుగోలు చేశాడు. దాని అడుగుభాగంలో చెత్తను గమనించిన రాయలింగు, దుకాణం నిర్వాహకులకు చూపించారు. కంపెనీ తయారీలో జరిగిన పొరపాటుకు తమకు సంబంధం లేదని చెప్పడంతో మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పారిశుధ్య నిర్వహణపై అవగాహన

- విఠల్‌నగర్ వాసులతో రామగుండం కమిషనర్ సమావేశం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్

రామగుండం కార్పొరేషన్: పారిశుధ్య నిర్వహణపై 35వ డివిజన్ విఠల్‌నగర్ ప్రజలకు కమిషనర్ శ్రీనివాస్‌రావు గురువారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. స్థానిక సీనియర్ సిటీజన్ హాల్‌లో ప్రజలతో పలు విషయాలపై చర్చించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త కనిపిస్తే పారిశుధ్య అధికారులు, సిబ్బందికి ఫిర్యాదు చేయాలనీ, ప్రతి ఇంటికి వచ్చే రిక్షా కార్మికులకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని సూచించారు. క్లీన్ సిటీ కోసం చేపట్టే చర్యల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి వారం పొడి చెత్తను కొనుగోలు చేసేందుకు ఇప్పటికే నగరంలోని పలు స్క్రాప్ దుకాణ యజమానులకు సూచనలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ కార్పొరేషన్ శాఖ అధ్యక్షుడు దీటి బాలరాజు, కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, పారిశుధ్య పర్యవేక్షకులు పవన్ కుమార్, సారయ్య, ఉమా మహేశ్వర్, ఏఈ రమాదేవి తదితరులున్నారు.

నారాయణ కుటుంబానికి ఎమ్మెల్యే మధు అభినందన



అభినందన పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పుట్ట మధు

పాలకుర్తి: కన్నాలలో మల్క నారాయణ(73) ఇటీవల మృతి చెందగా అతడి కుటుంబసభ్యులు నేత్రదానం చేశారు. గురువారం సదాశయఫౌండేషన్ నిర్వహించిన సన్మానసభకు మంథని ఎమ్మెల్యే పుట్ట మధు హాజరై మల్క నారాయణ కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు. నారాయణ కొడుకు కన్నాల సింగిల్‌విండో చైర్మన్ రామస్వామి, అతడి సోదరులు సారయ్య, శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో జడ్పీ సభ్యులు కందుల సంధ్యారాణి, నారాబ్రహ్మయ్య, సీహెచ్ లింగమూర్తి, శంకర్, బాణయ్య, పృథ్వీ, ఆలయ ఫౌండేషన్ సభ్యులు రాము, రాజేందర్, శివ, దయానంద్, గులాబ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమాల్లో జన్మదిన వేడుకలు

రాంమందిర్ ఏరియా: టీవీ యాంకర్ కత్తి కార్తీక జన్మదినం పురస్కరించుకొని స్వచ్ఛంద సంఘాల సలహాదారుడు దయానంద్ గాంధీ ఆధ్వర్యంలో ఆర్‌సీఓఏ క్లబ్ దగ్గర ఉన్న ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో గురువారం వేడుకలు చేపట్టారు. పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ భాష, యాసకు కార్తీక మరింత గుర్తింపు తీసుకువచ్చారని వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గడ్డం శ్యాం, గడ్డం మల్లేశ్, ఆశ్రమ నిర్వాహకులు ఈవీ లక్ష్మి, కృష్ణ, శ్రీనివాస్, అర్చన పాల్గొన్నారు.



తబితాలో బాలుడికి స్వీటు తినిపిస్తున్న చందర్



పిల్లలకు కేక్ తినిపిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

రాంమందిర్ ఏరియా: ఆర్‌సీఓఏ క్లబ్ దగ్గర ఉన్న ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో గురువారం విద్యానగర్‌కు చెందిన ప్రశాంత్, శ్రావణి కుమారుడు సహస్రన్ 4వ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు, కూల్‌డ్రింక్స్, స్వీట్లు పంచారు. అనంతరం ఆశ్రమానికి 25 కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ ఆశ్రమ నిర్వాహకులు లక్ష్మి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

తబితా ఆశ్రమంలో..

రామగుండంరూరల్: రామగుండం పట్టణానికి చెందిన బొడ్డుపల్లి సరితాశ్రీనివాస్ కొడుకు ఆశ్వంత్ 13వ పుట్టినరోజు సందర్భంగా తబితా ఆశ్రమలో అన్నదానం చేశారు. ఏటా ఆశ్రమంలోని చిన్నారుల సమక్షంలో కొడుకు పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటున్న శ్రీనివాస్ దంపతులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు కోరుకంటి చందర్, కన్నూరి సతీశ్‌కుమార్, ఈదునూరి హరిప్రసాద్, ఎండీ సాజిద్, ఈదునూరి నర్సింగ్, ఆరుముళ్ల కనుకపాల్, భీమనాథం శ్రీధర్, పొన్నాల శ్రీనివాస్ తదితరులున్నారు.

గ్రామ పంచాయతీ ఎదుట నిరసన

జగిత్యాల రూరల్ : జగిత్యాల మండలంలోని తిప్పన్నపేట గ్రామంలో గురువారం తహసీల్దార్ మధుసూదన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులను అదే గ్రామానికి చెందిన చిత్తారి ప్రభాకర్ నిలదీశాడు. దీంతో మూడో వార్డు సభ్యుడు రంజిత్ జోక్యం చేసుకోవడంతో మాటామాటా పెరిగి వాగ్వాదం జరిగింది. దీంతో వార్డు సభ్యుడు తనను అసభ్య పదజాలంతో దూషించాడంటూ చిత్తారి ప్రభాకర్ గ్రామ పంచాయతీ ఎదుట ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న మాల మహానాడు నాయకులు చిత్తారి ప్రభాకర్‌కు మద్దతు తెలిపారు. ఈ క్రమంలో రంజిత్ క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమనిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రౌతు గంగాధర్, వైస్ ఎంపీపీ గంగం మహేశ్, మాల మహానాడు నాయకులు అటుకుల జాన్సన్, శ్రీహరి, మెరుగు లక్ష్మణ్, పోతుల లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

మల్యాల: మండలంలోని పోతారం, రాజారాం గ్రామ పంచాయతీల ఆవరణలో గురువారం ప్రభుత్వ పథకాల నిర్వహణ ద్వారా లబ్ధిదారులకు జరిగే ప్రయోజనాల గురించి జిల్లా ప్రజా సమాచార అధికారి ఆధ్వర్యంలో కళా బృందాలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పర్శురాం గౌడ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసు నమోదు

జగిత్యాల రూరల్ : జగిత్యాల మండలంలోని వెల్దుర్తి అనుబంధ గ్రామమైన బావోజిపల్లెలో ఓ యువతిని అదే గ్రామానికి చెందిన మేకల ప్రసాద్ లైంగికదాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జనవరి 2న యువతి అదే గ్రామానికి చెందిన స్నేహితురాలి ఇంటికి బీడీలు చేసేందుకు వెళ్లి రాత్రి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో అడ్డగించిన ప్రసాద్ పక్కనే నిర్మాణంలో ఉన్న కల్లె లాలయ్య ఇంట్లోకి లాక్కెళ్లి లైంగిక దాడి చేశాడని బాధితురాలి ఫిర్యాదు మేరకు గురువారం ప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

తరగతులకు హాజరు కావాలి

రాయికల్ : సార్వత్రిక విద్యాపీఠం పదో తరగతిలో నమోదు చేసుకున్న అభ్యాసకులు అధ్యయన కేంద్రంలో నిర్వహించే బోధనా తరగతులకు పత్పనిసరి హాజరు కావాలని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కడార్ల లక్ష్మీనారాయణ తెలిపారు. రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ పదోతరగతి అభ్యాసకులకు గురువారం పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరై ఉపాధ్యాయుల చెప్పే విషయాలను క్షణ్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వరశర్మ, శ్రీనివాస్, తిరుపతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పొరపాట్లను సరిచేయాలి

జగిత్యాల కలెక్టరేట్ : భూ రికార్డుల శుద్ధీకరణలో చిన్న చిన్న పొరపాట్లు ఉంటే వెంటనే సవరించాలని జాయింట్ కలెక్టర్ రాజేశం అన్నారు. జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్‌లో గురువారం భూ రికార్డుల శుద్ధీకరణ పై జిల్లాలోని రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిందనీ, ఏ మండలంలోలైనా రికార్డుల్లో పొరపాట్లు దొర్లినట్లయితే సరిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో శ్యామ్ ప్రకాష్, ఆర్డీవో నరేందర్, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ సమావేశం

మల్యాల (కొడిమ్యాల): కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టి రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధానాలను ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రత్యేక తరగతుల నిర్వాహణ, ఉత్తేజం కార్యక్రమం, హాజరు, వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకుసూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ పర్లపెల్లి నర్సయ్య, వార్డు సభ్యుడు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారులు

ప్రోత్సాహక బహుమతులు ప్రదానం

మల్యాల (కొడిమ్యాల) : ఈ నెల 12న వివేకానందుని 155వ జయంతిని పురస్కరించుకొని నాచుపెల్లి పాఠశాలలో ముందస్తుగా అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. నాచుపెల్లి ప్రాథమిక పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఫొటో ఆల్బమ్‌తో కూడిన ప్రోత్సాహక బహుమతులను ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల గంగాచారి, ఆకునూరి తిరుపతి, మహేందర్, వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు



మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ శైలజారాణి

అభివృద్ధి పనులపై గ్రామసభలు

చందుర్తి: గత మూడు నెలలుగా మండలంలోని లింగంపేట, ఎన్గల్ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులపై గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. వసూళ్లు అయిన ఇంటి, నల్లా పన్ను, ఇతరాత్ర లావాదేవీలపై చర్చించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో తాగునీటి సమస్యల లేకుండా చూడాలనీ, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ఈవోపీఆర్డీ శైలజా రాణి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం జ్యోతి గంగాధర్, ఉపసర్పంచులు కుసుంబ జనార్ధన్, ఈగ రాజేశం, ఎంపీటీసీలు ఇందూరి రాములు, మెకిలే దేవేంద్ర పాల్గొన్నారు.

'ఫూలేను ఆదర్శంగా తీసుకోవాలి'



నివాళులర్పిస్తున్న శంకర్‌గౌడ్

చందుర్తి: భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలేను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవావాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్ అన్నారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలో గురువారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ, బుడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మూఢ నమ్మకాలను పారద్రోలేందుకు కృషి చేసిన సావిత్రిబాయి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేధిక జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయాణ, రజిత, బోధి సొసైటీ వ్యవస్థాపకుడు కులేరి ప్రేమ్‌సాగర్, ఉపాధ్యాయ సంఘాల నేతలు దూస సంతోశ్, ఎస్.కుమార్, రాజు, భూపతినాయక్, రాజు, అరుణ, సుజాత, సంధ్య, మంజుల, సుష్మా, స్వరూప, రాధ పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్ల హద్దుల తొలగింపు



లేఅవుట్లను తొలగిస్తున్న అధికారులు

రుద్రంగి: మండల కేంద్రంలో అక్రమ లేఅవుట్ల హద్దులను గురువారం ఈవోపీఆర్డీ శైలజా రాణి ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ మాట్లాడుతూ, మండలంలో వ్యవసాయ భూములను ప్రభుత్వ అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లుగా ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపట్టడంతో అక్రమ లేఅవుట్ల హద్దు రాళ్లు తొలగించామని ఈవోపీఆర్డీ చెప్పారు. ప్రభుత్వ అనుమతులు పొందిన తర్వాతే ఎవరైనా వ్యవసాయ భూములను ఫ్లాట్లుగా విక్రయించాలని సూచించారు. ఇష్టానుసారంగా లేఅవుట్లు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యదర్శి నరేశ్, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్


చందుర్తి: మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పల్లికొండ రమేశ్ విధుల నుంచి సస్పెండ్ అయ్యారు. అదనపు కట్నం కోసం రమేశ్ తన భార్యను వేధించగా, సదురు మహిళ గత డిసెంబర్ 16న కరీంనగర్‌ని తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడింది. రమేశ్‌ను బుధవారం సస్పెండ్ చేస్తూ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పద్మజారాణి ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

జీవనోపాధికి వెళ్లి దుర్మరణం

■ దుబాయ్ రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లి యువకుడి మృతి



రెండునెలల పాపతో తిరుపతి భార్య, తల్లి



భూక్యా తిరుపతి(ఫైల్)

ధర్మారం: ఎన్నో ఆశలతో అప్పులు చేసి దుబాయ్ బాట పట్టిన ఆ యువకుడిని రోడ్డు ప్రమాదం కబలించింది. కారు ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందడంతో అతడి కుటుంబం కన్నీరుమున్నీరవుతున్నది. వివరాలోకి వెళితే.. ధర్మారం మండలం కొత్తపల్లికి చెందిన భూక్యా రాజేశం- మారోని దంపుతులకు ఇద్దరు కొడుకులు, కూతురు. వీరిది పేద కుటుంబం కావడంతో మూడేళ్ల క్రితం రాజేశం దుబాయ్‌కు వెళ్లి ఉపాధి పొం దుతున్నాడు. రాజేశం ఒకసారి స్వగ్రామానికి వచ్చి ఆరునెలల అనంతరం మళ్లీ వెళ్లాడు. అతడి ఇద్దరు కొడుకులు పెద్దవారుకావడంతో వారిని కూడా దుబాయ్ తీసుకెళ్లాలనుకున్నాడు. ముందుగా చిన్న కొడుకు శ్రీనివాస్‌ను మూడునెలల క్రితం దుబాయ్‌కు తీసుకెళ్లగా, అక్కడ సోనాపూర్‌లో పని చేస్తున్నాడు. అనంతరం రాజేశం పెద్ద కొడుకు తిరుపతి(22) కూడా దుబాయ్ వెళ్లాలని అనుకొని గ్రామంలోని పలువురి వద్ద ₹80 వేలు అప్పు చేశాడు. 25.11.2017న వెళ్లాడు. అక్కడ ఎల్ఎల్‌సీ కంపెనీలో చేరి ఉపాధి పొందుతున్నాడు. రాజేశంతోపాటు ఆయన ఇద్దరు కొడుకులు దుబాయ్‌లోని వేర్వేరు ప్రదేశాల్లోని కంపెనీల్లో ఉపాధి పొం దుతుండడంతో ఆ కుటుంబం ఎంతో సంతోషపడింది. ఇక తమకు అప్పుల బాధలు తీరినట్లేనని భావించింది. ఆ కుటుంబంలో సం తోషం ఎంతో కాలం నిలువలేదు. తిరుపతి దుబాయ్‌లో ఈ నెల 1న తన ఇద్దరు స్నేహితులతో కలిసి రోడ్డు దాటుతుండగా ఓ కారు ఢీకొట్టడంతో ముగ్గురు గాయపడ్డారు. దీంతో తిరుపతి అక్కడికక్కడే మృతి చెందా డు. రాజేశం తన కొడుకు తిరుపతి మృతి చెందిన సమాచారాన్ని కొత్తపల్లిలో కుటుం బానికి అందించడంతో వారు కన్నీరుమున్నీరవుతున్నారు. తిరుపతికి తల్లి మారోనితోపాటు భార్య శ్రీలత, రెండు నెలల పాప ఉంది. చేసిన అప్పులు తీరకపోగా, దుర్మ రణం చెందడంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. చిన్నపాపతో తిరుపతి భార్య విలపిస్తున్న తీరును చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. ఈ నెల 6న తిరుపతి మృతదేహం గ్రామానికి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్తులు చెప్పారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

■ డీఈవో వెంకటేశ్వర్లు

మల్యాల: పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు ప్రతి విద్యార్థి 10జీపీఏ సాధించే విధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని డీఈవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని బల్వంతాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం సాయంత్రం అదనపు తరగతుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కార్యాచరణ రూపొందించాలన్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. డీఈవో వెంట మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్, బల్వంతాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీటీ

తక్కళ్ల పెల్లి పాఠశాలలో..

తక్కళ్లపెల్లి గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణను నాయబ్ తహసీల్దార్ ఖాదర్ గురువారం పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాబోయే వార్షిక పరీక్షల కోసం ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు.

సత్యసాయి అభయహస్తం సభ్యుడి ఔదార్యం

■ కమ్మరిపేటలోని రెండు నిరుపేద కుటుంబాల దత్తత

■ తక్షణ సహాయంగా రూ.35 వేల సామగ్రి పంపిణీ

మేడిపల్లి: చాలా మంది తమ కుటుంబసభ్యులను పట్టించుకోవడమే భారంగా భావించే ఈ రోజుల్లో రెండు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి పోషణతో పాటు చదువుల బాధ్యత తీసుకోవడానికి ఆస్ట్రేలియాలో ఉంటున్న జగిత్యాలకు చెందిన సత్యసాయి అభయహ్తాం సభ్యుడు ముందుకు వచ్చాడు. వివరాల్లోకి వెళితే..మేడిపల్లి మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన రవి, వర్ష అనారోగ్యంతో కొన్నేళ్ల క్రితం మృతి చెందగా, వీరి సంతానం వెన్నెల మా నస, మేఘన, మల్లీశ్వర్లు తమ నానమ్మ, పెదనాన్నతో కలిసి పాత ఇంట్లో ఉంటున్నారు. మానస టైలరింగ్ పని నేర్చుకుంటుండగా ఇద్దరు చెల్లెండ్లు దాతల సహాయంతో చదువుకుంటున్నారు. అలా గే వీరి బంధువైన ఆనందం మృతి చెందగా, భార్య లత కూలి పని చేస్తూ బిడ్డలైన వెన్నెల లిఖిత, సోనియాలను పోషిస్తుంది, వీరికి ఇల్లు కూడా లేకపోవడంతో బంధువుల ఇంట్లో ఉంటున్నారు. రెండు కుటుంబాల దీన స్థితిని తెలుసుకున్న ఆస్ట్రేలియా లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న జగిత్యాల సత్యసా యి అభయహస్తం సభ్యుడు స్పందించి రెండు కు టుంబాలను దత్తత తీసుకున్నాడు. తక్షణ సహా యం కింద రెండు కుటుంబాలకు రూ.35 వేలతో దుస్తులు, బీరువా, గ్యాస్ సిలిండర్, సెల్‌ఫోన్, బియ్యం, వంట పాత్రలు, నిత్యావసర సరకులు కొనుగోలు చేయించి సత్యసాయి సభ్యులచే గురువారం రెండు కుటుంబాలకు అందజేశారు. ఇంటి మరమ్మతులు, నిత్యావసర సరకులతోపాటు పిల్లల చదువు కోసం ప్రతి నెల రూ.10 వేల అందిస్తామని హామీ ఇచ్చా రు. రెండు పేద కుటుంబాలను దత్తత తీసుకున్న జగిత్యాల సత్యసాయి అభయహస్తం సభ్యుడిని, వారి బృందాన్ని గ్రామస్తులు అభినందించారు. ఇక్కడ సర్పంచ్ భీనవేని జల, గంగారాజం, జగిత్యాలకు చెందిన సామాజిక సేవకురాలు బొనాల సునిత, జగిత్యాల సత్యసాయి అభయహస్తం స భ్యులు తదితరులున్నారు.

సిటిజన్ ఫోరం

సేవలు విస్తరించాలి

■ కరీంనగర్ జైల్ సూపరింటెండెంట్ రాంరెడ్డి

సిరిసిల్ల టౌన్: జిల్లా సిటిజన్ ఫోరం కార్యక్రమాలు విస్తరింపజేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్ దశరథ రాంరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వాసవి కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరక్షరాస్యత నిర్మూలన, స్వచ్ఛ జిల్లా నిర్మాణం, హరితహారం తదితర కార్యక్రమాలలో సిటిజన్‌ఫోరం సభ్యులు నిర్వహించిన విదివిధానాలను వివరించారు. భవిష్యత్ కాలంలో సిటిజన్ ఫోరం సేవలను ప్రజలకు చేరువచేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రామకృష్ణ, గజ్జెల దేవరాజు, గన్నమనేని శ్రీనివాసరావు, జూపల్లి శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, జక్కుల రవీందర్, సజ్జనం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మాధవ్

- మొక్కల సంరక్షణ అందరి బాధ్యత
- సమీక్ష సమావేశంలో ఎంపీపీ మాధవ్

బోయినపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ సత్తినేని మాధవ్ పేర్కొన్నారు. గురువారం బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయంలో హరితహారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాధవ్ మాట్లాడుతూ హరిహారంపై కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను సామాజిక బాధ్యతగా పరిరక్షించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తుందనీ, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. డీపీవో శేఖర్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో, ప్రధాన రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలనీ, ప్రతిఒక్కరూ ఇందు లో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రవీందర్, అటవీ శాఖ బీట్ ఆఫీసర్ కిరణ్, సెక్షన్ అధికారి సౌమ్య, ఏవో వంశీకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈఈ ఇనాయతుల్లా, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈఈ స్రవంతి, ఏవో వంశీకృష్ణ, ఏపీఎం నర్సయ్య, ఏపీవో శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్, సర్పంచులు సంబ లక్ష్మీరాజం, చెక్కబండి భూం రెడ్డి, రామిడి శ్రీనివాస్, బొజ్జ లక్ష్మీరాజం, పెంచాల సరోజన,కొప్పుల మల్లేశం, ఎంపీటీసీలు పిట్టల రమేశ్, సంది సంపత్ కుమార్, కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, వీవోలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

చందుర్తి : మండలంలోని జోగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు పట్టెం లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో 2018 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు తీపిరిశెట్టి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాస్, శరత్ కుమార్, బండి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

18న సర్వసభ్య సమావేశం

కోనరావుపేట: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 18న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సంకినేని లక్ష్మి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆయాశాఖల అధికారులు సంబంధించిన ప్రగతి నివేదిక సమర్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలని తెలిపారు.

మొక్కల సంరక్షణకు నోడల్ అధికారులు

వేములవాడ రూరల్ : హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రతి గ్రామానికి ఓ నోడల్ అధికారిని నియమించినట్లు ఎంపీడీవో వేణుగోపాల్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ ఆవరణలోని సినారె కళా మందిరంలోని ఈజీఎస్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ట్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో నాటిన మొక్కలను సంరక్షించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామానికి నోడల్ అధికారిని నిమమించామన్నారు. వారంలో ప్రతి శుక్రవారం వాటర్ డే ను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సంతోష్, ఏపీవో ఆనంద్, ఏపీఎం చంద్రయ్య, పీఆర్ ఏఈ పవనకమారితో పాటు పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో వేణుగోపాల్

చివరిదశలో భూ రికార్డుల ప్రక్షాళన

చందుర్తి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన చివరిదశకు చేరుకుందని తహసీల్దార్ రాజగోపాల్‌రావు అన్నారు. గురువారం చందుర్తిలో రైతులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రికార్డుల ప్రక్షాళన శరవేగంగా కొనసాగుతుందని, త్వరలోనే పూర్తి కానున్నట్లు చెప్పారు. రైతులను ఇబ్బంది కలుగుకుండా పారదర్శకంగా ప్రక్షాళన చేస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు రికార్డులు చక్క చెబుతున్నట్లు వివరించారు. సర్పంచ్ గొట్టె ప్రభాకర్, లింగాల మల్లయ్య, మర్రి మల్లేశం, వీఆర్వో లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.



రైతులకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్

విద్యారంగానికి పెద్దపీట

- టీఆర్‌ఎస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుంకె రవిశంకర్



రవిశంకర్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

బోయినపల్లి : ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని టీఆర్‌ఎస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుంకె రవి శంకర్ అన్నారు. గురువారం తొలిసారిగా బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆయనను ఎంపీపీ సత్తినేని మాధవ్, జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, మండల ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానిచారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల కోసం 562 గురుకుల పాఠశాలలు, 201 మైనార్టీ పాఠశాలలు,719 బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్పొరేట్‌కు దీటుగా విద్యనందిస్తున్నట్లు పేర్కొన్నారు. విదేశాల్లో డిగ్రీ చదివే విద్యార్థులకు ప్రభుత్వం రూ.20 లక్షల ప్రోత్సాహకాన్ని అందిస్తుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కింద నిరుద్యోగ దళితుల కోసం 95 శాతం రాయితీతో ట్రాక్టరులు, ఇతర వాహనాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ సత్తినేని మాధవ్, జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో రవీందర్, ఎంపీటీసీ సభ్యులు పిట్టల రమేశ్, సంది సంపత్‌కుమార్, సర్పంచులు పెంచాల సరోజన, ల్యాద నర్సింగరావు, టీఆర్‌ఎస్ నాయకులు కొట్టెపల్లి సుధాకర్ తదితరులున్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

కోనరావుపేట : గ్రామాల్లోని ప్రజలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. గురువారం మండలంలోని ధర్మారం గ్రామంలో సాక్షర భారత్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వీసీవోల రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో తరగతులు నిర్వహించాలని సూచించారు. సక్రమంగా విధులు నిర్వహించనట్లయితే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట సర్పంచ్ ముచ్చర్ల లచ్చవ్వ, మండల సాక్షర భారత్ కో ఆర్డినేటర్ జింక స్రవంతి, వీసీవోలు ఉన్నారు.



ధర్మారంలో రికార్డులను పరిశీలిస్తున్న శంకర్‌నాయక్

నేడు కౌన్సిల్ సమావేశం

వేములవాడ, నమస్తే తెలంగాణ: వేములవాడ నగర పంచాయతీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ఉదయం 11 గంటలకు కార్యాలయంలో అధ్యక్షురాలు నామాల ఉమ అధ్యక్షతన సమావేశం జరగనుండగా కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పరిశీలన

వేములవాడ, నమస్తే తెలంగాణ: పరిశుభ్రతపై వేములవాడలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం గురువారం పరిశీలించారు. కిశోర్‌గౌడ్‌కు చెందిన బృందం రెండు మూడు రోజులపాటు అధికారుల రికార్డుల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలను వారు పరిశీలించనున్నారు.

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు



మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మీరాజం

బోయినపల్లి: గ్రామభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు సర్పంచ్ సంబ లక్ష్మీరాజం తెలిపారు. బోయినపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గురువారం గ్రామసభ జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీకి వచ్చే నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా నిధులను వెచ్చించి అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు చెప్పారు. వార్డు సభ్యులు, ప్రజలు సమష్టిగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ తిలక్, వార్డు సభ్యులున్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా

- వృద్ధుడి మృతి
- మరో ఇద్దరికి గాయాలు
- దవాఖానకు తరలింపు



మృతిచెందిన గంగయ్య

వేములవాడ రూరల్ : మండలంలోని నూకలమర్రి గ్రామశివారులో గురువారం ఆటో అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో ఓ వృద్ధుడు మృతిచెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. రూరల్ ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం చెక్కపల్లి గ్రామానికి చెందిన చొప్పరి గంగయ్య(75) ఫాజుల్‌నగర్‌లో ఓ ఆటో కొనుగోలు చేసుకొని తిరిగివస్తున్నాడు. ఇదే క్రమంలో నూకలమర్రి మూలమలుపు వద్ద ఆటో అదుపుతప్పడంతో బోల్తాపడింది. దీంతో గంగయ్యతో పాటు డ్రైవర్ లక్ష్మీరాజం, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని 108లో సిరిసిల్ల తరలించే క్రమంలో గంగయ్య మృతిచెందాడు. మరో ఇద్దరికి గాయలుకాగా దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఎస్‌ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య హన్మవ్వ, కొడుకు శ్రీనివాస్ ఉన్నారు.

లారీ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

సిరిసిల్ల క్రైం: సిరిసిల్లలోని కొత్త పెట్రోల్ బంక్ ప్రాంతంలో ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామానికి చెందిన కిషన్ టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్‌తో సిరిసిల్లకు వస్తుండగా, వెనుకనుంచి వచ్చిన ఇసుక లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కిషన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కిషన్ స్థానికులు 108 ద్వారా ఏరియా దవాఖానాకు తరలించారు. సంఘటనా స్థలానికి ట్రాఫిక్ ఎస్‌ఐ చంద్రశేఖర్ చేరుకొని వివరాలు సేకరించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురిపై కేసు

సిరిసిల్లక్రైం : సిరిసిల్లలోని శాంతినగర్‌లో సెల్ టవర్ వివాద ఘటనలో కోర్టు ఆదేశాలతో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస రావు తెలిపారు. గతేడాది జూన్ 13న శాంతినగర్ టెలికం టవర్ నిర్మాణ ప్రాంతంలో ఏటీసీ టెలికం మేనేజర్ బండ శ్రీనివాస్‌ను డి.ప్రభాకర్‌రావు, సత్యనారాయణరావు, సుదర్శన్ దూషించారనీ, సదరు వ్యక్తులపై న్యాయ విచారణ చేయాలని కోర్టును శ్రీనివాస్ ఆశ్రయించాడు. దీంతో కోర్టు ఆదేశాలతో ముగ్గురిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ముస్తాబాద్: మండల కేంద్రంలోని మీస నారాయణకు చెందిన పాడి గేదె విద్యుదాఘాతంతో మృత్యువాత పడింది. రూ.50 వేల విలువ చేసే గేదెను ఆరునెలల క్రితం కొనుగోలు చేసినట్లు తెలిపారు. బుధవారం అర్ధరాత్రి 11 కేవీ విద్యుత్ వైరు తెగి పొలం వద్దగల పశువులపాకపై తెగి పడగా విద్యుత్ వైర్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సెస్ డైరెక్టర్ విజయరామారావుకు సర్పంచ్ నల్ల నర్సయ్య, టీఆర్ఎస్ నాయకుడు శేరయ్య విన్నవించగా సెస్ సంస్థ ద్వారా ఆర్థికసహాయం అందజేస్తామన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

రుద్రంగి: మండలంలోని మానాల గ్రామంలో గురువారం గ్రామసభను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పీసరి తుక్కారాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తానన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య, పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ హరిదాస్, పంచాయతీ కార్యదర్శి రాజు, వీఆర్‌ఓ ప్రవీణ్ కుమార్, వీడీసీ బాద నవేణి రాజన్న, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్

సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థినికి అల్పాహారం చేస్తున్న ఎంపీపీ

బోయినపల్లి : 'గోరుముద్ద'ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సత్తినేని మాధవ్ అన్నారు. గురువారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో 'గోరుముద్ద'ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనకు శ్రమించాలన్నారు. గోరుమద్ద కార్యక్రమంలో భాగంగా అల్పాహారం అందించేందుకు ఎంపీపీ, ఎస్‌ఐ సురేందర్‌రెడ్డి, జగ్గారావుపల్లి ఎంపీటీసీ సభ్యుడు సంపత్‌కుమార్, ఎంపీటీసీ రమేశ్, వేములవాడకు చెందిన ఉపేందర్, నలుగురు ఆర్థికసాయం అందించేందుకు ముందుకురాగా వారిని ప్రజాప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్, ఎంపీటీసీ రమేశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేశారని ఉద్యోగిపై మండిపాటు

- టీపీబీవోపై వైస్ చైర్మన్ ఆగ్రహం
- కంటతడి పెట్టుకున్న ఉద్యోగిని

వేములవాడ, నమస్తే తెలంగాణ : ఫిర్యాదు చేస్తే పేరు చెబుతావా?, పట్టణంలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా? అని నగరపంచాయతీ వైస్‌చైర్మన్ ప్రతాపరామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం నగరపంచాయతీకి మూడో వార్డు సభ్యుడు జంగం రాజేందర్‌తో రామకృష్ణ చేరుకున్నారు. కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ ముందే టీపీబీఓ గొట్టె తేజస్వినిపై ఆయన మండిపడ్డారు. ముందుగా ఎజెండాలో ఏం పెడుతున్నారో అర్థమవుతుందా? అని కమిషనర్‌ను మందలించారు. అక్కడే ఉన్న టీపీబీవోపై విరుచుకుపడ్డారు. పోలీస్‌స్టేషన్ సమీపంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని చెబితే పట్టించుకోవడం లేదని, ఇప్పుడు పైఅంతస్తు కూడా వేశారని పేర్కొన్నారు. 19వ వార్డులో నిర్మాణాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తే తన పేరు ఎలా చెబుతారని, ఊర్లో ఏ ఒక్కటి సెట్ బ్యాక్ కాకుండా నిర్మాణాలు జరుగుతున్నాయో తెలుసా ? అని నిలదీశారు. దీంతో సదరు మహిళా ఉద్యోగిని తీవ్ర ఆవేదనకులోనై కంటతడి పెట్టుకుంది. ఆమె మాట్లాడుతూ ఉద్యోగులపై నాయకుల అనవసరపు ఒత్తిళ్లు ఎక్కువైపోగా తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నారంటూ వాపోయారు.



ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైస్‌చైర్మన్

'కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయండి'

వేములవాడ రూరల్: మండల పరిషత్ ఆవరణలోని సినారె కళామందిరంలో సావిత్రీ బాయి పూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కవి సమ్మేళనాన్ని విజయవతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ ఆవరణలో కవి సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఔత్సాహిక కవులు, రచయితలు సమ్మేళనంలో పాల్గొనవచ్చన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమయ్యే కవి సమ్మేళనానికి రాష్ట్ర అధ్యక్షుడు జూకంటి జగన్నాథం, పెద్దింటి అశోక్, శ్రీహరి శర్మలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈనెల 7న జిల్లా కేంద్రంలో జరిగే ముగింపు సమావేశంలో ఉత్తమ ఉపాధ్యాయులు, ఉద్యోగులను గుర్తించి సన్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు. బీటీఏ జిల్లా అధ్యక్షుడు మర్వాడి గంగరాజు, విక్కుర్తి లక్ష్మీ నారాయణ, బోధి ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు కులేరి ప్రేమ్‌సాగర్, యూటీఎఫ్ నాయకులు పర్కాల రవీందర్ ఉన్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం , పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాలు పెద్దగా అనుకూలించవు.

కర్కాటకం : ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.

తుల : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు.

మకరం : చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు.

కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహరం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.


ఇండ్ల నిర్మాణ పనులపై అధికారులను అడిగి తెలుసుకుంటున్న మంత్రి


డబుల్ బెడ్‌రూం నిర్మాణాల పరిశీలనకు వస్తున్న మంత్రి కేటీఆర్


ప్రభుత్వ అంబులెన్స్ సర్వీస్‌లను ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్

విల్లాల తరహాలో 'డబుల్' ఇండ్లు


టన్నెల్‌లో అధికారులతో మంత్రి కేటీఆర్

(రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నమస్తేతెలంగాణ)

జిల్లాలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల పనుల్లో వేగం పెంచాలని, అందులో మౌలిక వసతులన్నీ ఉండేలా చూడాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. గురువారం జిల్లాలో ఆయన ఎంపీ బాల్క సుమన్, కలెక్టర్ కృష్ణభాస్కర్, ఎస్పీ విశ్వజిత్, టెస్కాబ్ చైర్మన్ కొండూరితో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని, జూన్ 2కల్లా పూర్తి చేసి తెలంగాణ ఆవిర్భావం రోజున జిల్లా ప్రజలకు కానుకగా ఇవ్వనున్నామని పేర్కొన్నారు.

విల్లాల తరహాలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు

పేదల కోసం తంగళ్లపల్లిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూంలు సంపన్నులు నివసించే విల్లాల మాదిరిగా ఆధునీకరించాలని మంత్రి కేటీఆర్ అధికారులను ఆదేశించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్ల వద్ద షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్, గ్రంథాలయాలు ఏర్పాటుచేయాలని సూచించారు. మౌలిక వసతులన్నీ ఉండేలా చూడాలని పేర్కొన్నారు.

ఆవిర్భావ కానుకగా మినీ ట్యాంక్‌బండ్

జిల్లా కేంద్రంలోని కొత్త చెరువు మినీ ట్యాంక్ బండ్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. నాలుగు ఎకరాలలో పార్కు, చెరువులో బోటింగ్ సౌకర్యం, సస్పెన్షన్ బ్రిడ్జి (జూలా) ఏర్పాటుచేయనున్నట్లు వివరించారు. చెరువు కట్టపై నిర్మిస్తున్న మెట్లు, వివిధ అభివృద్ధి పనులను చూసి మున్సిపల్ కమిషనర్ రమణాచారితో మాట్లాడారు. పనుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ రోజున జిల్లా ప్రజలకు కానుకగా ఇస్తానని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు కట్ట కింద పార్కింగ్ కోసం స్థలాన్ని కేటాయించాలని, వరంగల్ జిల్లా లక్నవరంలో చెరువుపై ఉన్న వేలాడే బ్రిడ్జి మాదిరిగా మినీ బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు సూచనలు బైపాస్ రోడ్డులో నిర్మిస్తున్న ఫౌంటేన్ త్వరగా పూర్తి చేయాలన్నారు.

నిర్వాసితులకు న్యాయంగా పరిహారం

కోనరావుపేట మండలం మల్కపేట గుట్టల్లో నిర్మిస్తున్న కాళేశ్వరం తొమ్మిదో ప్యాకేజీలో రిజర్వాయర్ పనులను మంత్రి పరిశీలించారు. భూగర్భ కాలువను సందర్శించి నిర్వాసిత రైతులతో మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో మెట్ట ప్రాంతం సస్యశ్యామలమవుతుందనీ, భూములు కోల్పోయిన నిర్వాసితులందరికీ న్యాయంగా రావాల్సిన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగాలిస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.

ప్రారంభాలు.. పరిశీలనలు..

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నూతన మోడల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని, సిరిసిల్ల పట్టణంలోని లేబర్ అడ్డా వద్ద ప్రభుత్వ బలహీనవర్గాల కోసం మంజూరుచేసిన నవీనక్షౌరశాలను మంత్రి ప్రారంభించారు. జిల్లా ప్రజల కోసం ప్రభుత్వం మంజూరుచేసిన ఉచిత అంబులెన్స్‌లను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అర్బన్ బ్యాంక్ నూతన క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఆయన వెంట ఎంపీ బాల్కసుమన్, కలెక్టర్ కృష్ణభాస్కర్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఫుడ్ కార్పొరేషన్ కమిటీ సభ్యుడు ఓరుగంటి ఆనంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, సెస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, వైస్‌చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, జిందం చక్రపాణి, దార్నం లక్ష్మీనారాయణ, గడ్డం నర్సయ్య, బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన ఇలా..

జిల్లాలో మంత్రి కేటీఆర్ ఆకస్మిక పర్యటనతో అందరినీ ఆశ్చర్యపరిచారు. మధ్యాహ్నం 12 గంటలకు తంగళ్లపల్లి మండలం మండెపల్లి వద్ద నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సందర్శించారు. అక్కడి నుంచి సిరిసిల్ల బైపాస్‌రోడ్డుకు చేరుకున్నారు. చౌరస్తాలో నిర్మిస్తున్న పైలాన్‌ను పరిశీలించారు. నియోజకవర్గం ప్రజలకు ఉచితంగా సేవలందిస్తున్న రెండు అంబులెన్సులను జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి కోనరావుపేట మండల మల్కపేట రిజర్వాయర్‌ను సందర్శించి భూగర్భ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం సిరిసిల్లలోని కొత్త చెరువు, మున్సిపల్ కార్యాలయాలను సందర్శించారు. లేబర్‌అడ్డా వద్ద నాయీ బ్రాహ్మణులకు మంజూరుచేసిన నవీన క్షౌరశాలను ప్రారంభించి ఎల్లారెడ్డిపేటకు వెళ్లారు. మండల కేంద్రంలో నూతన మోడల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని కలెక్టర్, ఎస్పీలతో కలిసి ప్రారంభించి హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు.

డబుల్ బెడ్‌రూం
కిచెన్ గదిని పరిశీలిస్తున్న మంత్రి




ప్రాజెక్టు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మంత్రి, కలెక్టర్

రిజర్వాయర్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి




సిరిసిల్లలో కొత్తచెరువుపై మినీట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను సందర్శిస్తున్న మంత్రి